విద్యార్థులు చదువుతో పాటు

క్రీడల్లోనూ రాణించాలి

కలెక్టర్ మహేష్‌కుమార్

కోనసీమ క్రీడోత్సవాలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్



కబడ్డీ పోటీలో తలపడుతున్న బాలురు

అమలాపురం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. పోటీతత్వంతో క్రీడా ప్రతిభను చాటుతూ కోనసీమ ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలని పిలుపునిచ్చారు. అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఆటలతో ఆరోగ్యం పేరిట కలెక్టర్ జిల్లాలో ప్రత్యేక చొరవతో చేపట్టి కోనసీమ క్రీడోత్సవాలను ప్రారంభించారు. తొలుత పరుగుపందెం పోటీలు ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పోటీలు చేపట్టామన్నారు. క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని అలవర్చుకుని రాణించడం వల్ల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. తొలుత క్రీడా పోటీలకు జాయింట్ కలెక్టర్ టి.నిషాంతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జేసీ నిషాంతి మాట్లాడుతూ 22 మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతానికి చెందిన రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడా రంగంలో రాణిస్తూ కోనసీమకే గర్వకారణంగా నిలిచారని, అటువంటి వారిని ప్రతీ విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా మాట్లాడుతూ చదువులో రాణించాలంటే ఎంత శ్రద్ధ అవసరమో అంతకంటే ఎక్కువ శ్రద్ధ, క్రమశిక్షణ క్రీడల్లో రాణించడానికి అవసరమన్నారు. ఆధునిక ప్రపంచంలో క్రీడల ద్వారా వచ్చే శారీరక ఆరోగ్యం పూర్తిగా తగ్గిపోయి ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారని వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్డీవో కె.మాధవి, జిల్లా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు పీఎస్ సురేష్‌కుమార్, డీఎస్‌డీవో జీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఉపవిద్యాశాఖాధికారి గుబ్బల సూర్యప్రకాశం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా పండుగ..

అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియం క్రీడాకారులతో కిటకిటలాడింది. వివిధ మండలాలకు చెందిన వందలాది మంది క్రీడాకారులు హాజరు కావడంతో పండుగ వాతావరణం నెలకొంది. బాలురు, బాలికల విభాగాల్లో వంద మీటర్లు, 800 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్, అథ్లెటిక్ పోటీలతో పాటు బాలురకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాలికలకు బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను వేర్వేరుగా నిర్వహించారు.



బాలికల జట్ల మధ్య వాలీబాల్ పోటీ

కొబ్బరి తోటల పునరుద్ధరణ కార్యక్రమాన్ని

ముమ్మరం చేయాలి

కలెక్టర్ మహేష్‌కుమార్



అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొబ్బరి తోటల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు నిధులతో ముదురు, కాయలు కాయని, రోగాల బారిన పడిన కొబ్బరి తోటల స్థానంలో నూతన తోటల పెంపకం చర్యలు చేపట్టాలన్నారు. కొబ్బరి తోటల పునరుద్ధరణపై నియమించిన జిల్లాస్థాయి మోనటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన ఇప్పటికే పూర్తి చేసిందన్నారు. జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా అమలవుతున్న ఈ పథకానికి అర్హులైన రైతులను గుర్తించి పథక ప్రయోజనాలు, లబ్ధిని చేకూరుస్తూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. వచ్చే ఏడాది కోసం కమిటీ సభ్యులు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా కొబ్బరితోటల పునరుద్ధరణ ప్రతిపాదనలు రూపొందించి కొబ్బరి బోర్డు ద్వారా మరిన్ని నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి, అంబాజీపేట మండలం వాకలగరువు, గంగలకుర్రు, పుల్లేటి కుర్రు, అయినవిల్లి మండలం మాగాం, క్రాప గ్రామాలు, ముమ్మిడివరం మండలం లంకాఫ్ ఠాణేలంక గ్రామాలను యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించారన్నారు. జిల్లాలో వెయ్యి హెక్టార్లలో కొబ్బరితోటల పునరుద్ధరణకు నిధులు మంజూరు కాగా స్థానికంగా ఉన్న జనరల్ కేటగిరీలో 860 హెక్టార్లలో తోటల పునరుద్ధరణకు అర్హులను గుర్తించామన్నారు. ఒక్కో హెక్టారుకు రెండేళ్ల పాటు మొక్కల పెంపకానికి ఈ పథకం ద్వారా రూ.53,500 అందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి బీవీ రమణ, జిల్లా వ్యవసాయాధికారి కాకి నాగేశ్వరరావు, పట్టు పరిశ్రమల అధికారి బి.గీతారాణి, సీనియర్ శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధనా స్థానం డాక్టర్ వి.గోవర్ధనరావు, ఫీల్డ్ డెవలప్‌మెంట్ అధికారి శరత్, ఉద్యానవన శాఖ అధికారి గిరి తదితరులు పాల్గొన్నారు.

కిలకిల..







కళకళ

విదేశీ పక్షుల కేరాఫ్ కోరంగి

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఎన్నెన్నో అందాలు.. ఒకటా రెండా ఏకంగా 160 జాతులు.. 39,725 విదేశీ పక్షులు.. రష్యా, అమెరికా, యూరోపియన్ యూనియన్, ఆస్ట్రేలియా, కెనడా, సైబీరియా తదితర దేశాల నుంచి వలస వచ్చాయి. ప్రధానంగా కాకినాడ జిల్లా కోరంగిలో సందడి చేస్తున్నాయి. ప్రస్తుతం శీతాకాలం నేపథ్యంలో ఆయా దేశాల్లో తీవ్ర మంచు కురుస్తోంది. ఈనేపథ్యంలో ఆహారం కోసం విదేశీ పక్షులన్నీ 5 వేల కిలోమీటర్లకుపైగా ఎగురుకుంటూ వలస వచ్చాయి. మార్చి రెండోవారం వరకు ఇక్కడే ఉండి సంతానోత్పత్తి కోసం తిరిగి ఇవన్నీ ఆయా దేశాలకు వెళ్లనున్నాయి.

మంచుకురిసే వేళ రాక..

కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో తాళ్లరేవు మండలం కోరంగి నుంచి ఐ.పోలవరం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, అల్లవరం, సఖినేటిపల్లి మండలాల్లో 58 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న మడ అడవుల్లో పక్షులకు పెద్దఎత్తున ఆహారం దొరుకుతుంది. మడ అడవుల్లో చిత్తడి వాతావరణం ఉండడంతో చేపల వేట పక్షులకు సులువుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో విదేశీ పక్షులు ఏటా శీతాకాలంలో కోరంగి అభయారణ్యానికి వలస వస్తాయి. యూరోపియన్ యూనియన్ దేశాల్లో ఏటా ఈ సమయంలో తీవ్రమైన చలికాలం ఉంటుంది. మంచు మొత్తం భూమిని కప్పేస్తోంది. దీంతో పక్షులకు ఆహారం దొరకదు. ఆహారం కోసం ఆయా దేశాల నుంచి విదేశీ పక్షులు 4 వేల నుంచి 5,500 కిలోమీటర్ల వరకు సుదీర్ఘ ప్రయాణం చేసుకుంటూ కోరంగికి, ఇతర ప్రాంతాలకు చేరుకుని మార్చి రెండోవారం వరకు ఉంటాయి.

160 జాతులు రాక..

ఎన్ని దేశాల నుంచి ఈ పక్షులు వలస వచ్చాయనేదానిపై అటవీశాఖ ఈనెల 4, 5వ తేదీల్లో గణన చేపట్టింది. ఈమేరకు ముంబై, కోల్‌కతా, ఢిల్లీ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి 60 మంది పక్షుల గణన నిపుణులను రప్పించింది. వీరిని ఐదుగురు చొప్పున పన్నెండు బృందాలుగా విడదీసి పక్షుల సర్వే చేయించింది. వీరంతా కాకినాడ, కోనసీమ జిల్లాల పరిధిలోని కోరంగి అభయారణ్యంలో పర్యటించి 15 ప్రాంతాల్లో సర్వే చేశారు. సర్వే ప్రకారం ఈ ఏడాది ఎనిమిది దేశాల నుంచి మొత్తం 160 జాతులకు చెందిన 39,725 పక్షులు వచ్చినట్టు గుర్తించారు.

- విదేశీ పక్షుల గణన పూర్తి
- 160 జాతులు..39,725 పక్షులు
- ఎనిమిది దేశాల నుంచి రాక
- కాకినాడ, కోనసీమ జిల్లాల్లో సర్వే
- 15 ప్రాంతాల్లో 12 బృందాలు సెర్చ్
- లెస్సర్ శాండ్ ప్లోవర్ పక్షులే ఎక్కువ
- 5 వేల కి.మీ నుంచి ఇక్కడకు
- ఆహారం కోసమే కోరంగికి రాక
- మార్చి వరకు ఇక్కడే సంచారం

ఇందులో పది శాతం దేశంలో చంబల్‌తోపాటు కొన్ని ప్రాంతాల నుంచి వచ్చిన పక్షులను మినహాయించగా 90 శాతానికిపైగా విదేశీ పక్షులుగా నిర్ధారించారు. అత్యధికంగా సైబీరియా దేశానికి చెందిన లెస్సర్ శాండ్ ప్లోవర్ జాతి పక్షులు ఐదు వేలకుపైగా వచ్చినట్టు తేలింది. చిత్తడి నేలలు, నీటిలో నడుస్తూ ఆహారం తీసుకునే 56 రకాల జాతులకు చెందిన వేడర్ పక్షులు నవంబర్ నుంచి వచ్చి ఇక్కడే ఉన్నాయని తేల్చారు. రష్యా, ఆస్ట్రేలియా, చైనా, ఇతర యూరోపియన్ యూనియన్ దేశాల్లో అరుదుగా కనిపించే రెడ్ నాట్, గ్రేటర్ ఫ్లెమింగో, బ్రాడ్‌బిల్డ్ శాండ్‌పైపర్ తదితర జాతి పక్షులు వందల్లో తాళ్లరేవు, భైరవపాలెం, ఐ.పోలవరం పరిసరాల్లోని గోదావరి పరీవాహక ప్రాంతాల్లో గుర్తించారు. అంతరించే ముప్పు ఉన్న గ్రేట్ నాట్, ఇండియన్ స్కిమ్మర్ పక్షులు సైతం వేలల్లో మడ అడవుల్లో ఉన్నట్టు నిపుణులు తేల్చారు. ప్రధానంగా ఆయా పక్షుల మెడ, మెడపై ఉన్న రంగు ఆధారంగా ఏయే జాతి పక్షులు, ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పేస్తారు. పక్షుల ముక్కు, రూపం, సైజు, వేటాడే విధానం ఆధారంగా గుర్తిస్తారు.



ఏ సంవత్సరంలో ఎన్ని..

గతేడాది జనవరిలో నిర్వహించిన సర్వే ప్రకారం కోరంగికి 108 రకాల జాతులకు చెందిన 41,131 పక్షులు వచ్చినట్టు లెక్క తేల్చారు. కానీ ఈ ఏడాది పక్షులు కొంచెం తగ్గినా జాతుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధికారులు వివరించారు. అటు 2017లో 43,718, 2020లో 26,734, 2021లో 34,207, 2022లో 46,546 విదేశీ, స్వదేశీ పక్షులు కోరంగికి వచ్చాయి. ప్రస్తుతం వలస వచ్చిన విదేశీ పక్షులు కోరంగి అభయారణ్యం పరిసరాల్లోని కోటిపల్లి, గోదావరి, కాట్రేనికోన, ఎస్.యానాం, కుంబాభిషేకం, పల్లం, హోప్‌ఐలాండ్ ఇలా 15 ప్రాంతాల్లో భారీగా సంచరిస్తున్నట్టు గుర్తించారు. తాజా సర్వే పూర్తయిన నేపథ్యంలో వలస పక్షుల వివరాలను నివేదిక రూపంలో బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ (బీఎన్‌హెచ్‌ఎస్)కు అధికారులు పంపనున్నారు.

వలసపక్షుల కేంద్రం పుణ్యక్షేత్రం

దివాన్‌చెరువు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వలస పక్షుల విడిది కేంద్రం పుణ్యక్షేత్రం. జూన్ నెల వచ్చిందంటే సౌదీ అరేబియా నుంచి వచ్చే ఈ పక్షులు తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం పుణ్యక్షేత్రం చేరుకుని సందడి చేస్తాయి. ఇక్కడే సంతానోత్పత్తి చేసుకుని పిల్లలతో నవంబరు నెలలో తిరిగి వెళ్లిపోతాయి. విదేశీ అతిథులను స్థానికులు సొంతబిడ్డల్లా ఆదరిస్తారు. 70 ఏళ్లుగా వలసొస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు.





అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత ఏడాది సెప్టెంబరు 4వ తేదీ అర్ధరాత్రి దొంగలు పడి విలువైన బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. కాకపోతే కొద్దిరోజుల్లోనే సీసీ కెమెరాలు దొంగలను పట్టించాయి.

వివిధ కేసుల ఛేదనలో కీలకంగా మారిన సీసీ కెమెరాలు

పోలీసులకు నేస్తాలుగా పనిచేస్తున్నవైనం..

ప్రధాన రెస్టారెంట్ల వద్ద పార్కింగ్ చేసిన బైక్‌లను దొంగలించిన వారు, జ్యువెలరీ, వస్త్ర దుకాణాల వద్ద వివిధ చోరీలకు పాల్పడిన వారు.. ఎన్నో రోజులు తప్పించుకుని తిరగలేకపోయారు..ఎందుకంటే వారిని కూడా పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారాలతో పట్టుకుని జైలుకు పంపించారు...

ఇట్టే పట్టేస్తున్నాయి..

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత ఏడాది సెప్టెంబరు 4వ తేదీ అర్ధరాత్రి దొంగలు పడి విలువైన బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. సీసీ కెమెరాలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తక్కువ సమయంలోనే అంతర్ జిల్లాల దొంగల ముఠాను అరెస్టు చేసి డీజీపీ ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా పోలీసు అధికారులు ఏబీసీడీ అవార్డులను అందుకున్నారు. అదే విధంగా అమలాపురంలోని ప్రధాన రెస్టారెంట్ల వద్ద పార్కింగ్ చేసిన మోటారుసైకిళ్లను నేర్పుగా చోరులు అపహరించుకుపోయిన సంఘటనలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. అదేవిధంగా జ్యూవెలరీ, వస్త్ర దుకాణాల వద్ద జరిగిన చోరీలు సైతం సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటి ఆధారంగా ఎన్నో కేసులను పోలీసులు ఛేదించారు. ఇలా ఎన్నో కేసులను ఛేదించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు.



సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న పట్టణ సీఐ వీరబాబు



చాంబర్ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తూ..

అమలాపురం పట్టణ, పరిసర గ్రామాల్లో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు సీఐ వీరబాబు తెలిపారు. ఇప్పటికే జాతీయ రహదారిపై పేరూరు వై-జంక్షన్‌లో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. అదే గ్రామంలో 6 సీసీ కెమెరాలు, ఈదరపల్లి వంతెన వద్ద 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఎర్రవంతెన, నల్ల వంతెన వద్ద ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం వల్ల ప్రభుత్వపరంగా పలు సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయన్నారు. ముమ్మిడివరం గేటు సెంటర్ నుంచి ఎర్రవంతెన వరకు, పట్టణంలోని ముఖ్య కూడళ్లలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే పలువురు దాతలు ముందుకు వచ్చినట్టు సీఐ తెలిపారు.

నేరాల అదుపులో కీలకపాత్ర

నేరాలను అదుపు చేయడంతో పాటు పట్టణంలో ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించినా, రోడ్డు ప్రమాదాలు జరిగినా వెంటనే గుర్తించడానికి వీలవుతోంది. ఎక్కడైనా చోరీ జరిగినా నేరస్తులను గుర్తించడానికి వీలు దొరుకుతుంది. ఇలా ఒక్కటేమిటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. మీ భద్రత.. మా రక్షణ అంటూ అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తోంది. మంగళవారం ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సీఐ వీరబాబు సమావేశం నిర్వహించారు. అమలాపురం పట్టణంలో ప్రధాన కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఆయన కోరారు. చాంబర్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణంలో 35 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చాంబర్ ముందుకు వచ్చింది. వీటితో పాటు వ్యాపారుల ఇళ్ల వద్ద సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

వానపల్లిపాలెంలో పూడుకుపోయిన పంటకాల్వ



సమస్యల సుడిగుండంలో

దాళ్వా సాగు

సమస్యాత్మకంగా మారిన సీజన్

ముందుకు సాగని దాళ్వా నాట్లు

ముంపునీటిలో పొలాలు

ప్రస్తుతానికి సగం విస్తీర్ణంలోనే నాట్లు

మొండికేస్తున్న డ్రెయిన్లు

శివారుకు నీరందించలేని స్థితిలో పంటకాల్వలు

ఫిబ్రవరిలోనూ కొనసాగనున్న నాట్లు?

ఉప్పలగుప్తం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దాళ్వా సాగు సమస్యాత్మకంగా మారింది. ఇప్పటికీ పొలాల్లోని ముంపు నీరు బయటకు పోయే మార్గాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పొలాల్లో ముంపు బెడదతో ప్రతి ఏటా సార్వా సాగు విరమించుకుంటున్నారు. దీంతో ముందుగానే దాళ్వా నాట్లు వేసుకుని అధిక దిగుబడుల సాధనకు శ్రమిస్తున్నారు. ఈ ఏడాది మాత్రం పరిస్థితి తారుమారయ్యింది. డ్రెయిన్లను ఆనుకుని ఉన్న పొలాలు ఇప్పటికీ దమ్ముకు అనుకూలంగా లేవని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. నిల్వ నీరు బయటకు పోయేదెప్పుడు? దమ్ము చేసేదెప్పుడు? నాట్లు వేసేదెప్పుడు? ఈ ప్రశ్నలకు రైతులకు సమాధానాలు దొరకడంలేదు. సిద్ధం చేసుకున్న వరినారు వయస్సు మీరిపోతోంది. ఆలస్యంగా నాట్లు వేస్తే దిగుబడులు దిగజారే అవకాశాలున్నాయి. ఇలా దాళ్వా సాగు సమస్యాత్మకంగా మారిందంటూ అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఉదాహరణకు ఉప్పలగుప్తం మండలంలో 6,000 ఎకరాల్లో దాళ్వా నాట్లు పడాల్సి ఉంది. ఇప్పటికి కేవలం సగం విస్తీర్ణంలో మాత్రమే నాట్లు పడినట్టు లెక్కలు వేస్తున్నారు. ప్రధానంగా డ్రెయిన్ల ఆయకట్టు ప్రాంతాల్లోని పొలాలు దాళ్వా దమ్ముకు వీలు కావడంలేదని రైతులు అంటున్నారు. జిల్లాలోని మూడు వంతుల మండలాల నుంచి వచ్చే ముంపునీటి తాకిడికి గురయ్యే కూనవరం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులు పూర్తి కాలేదు. మీడియం, మినీ డ్రెయిన్లలో సకాలంలో పూడికతీతలు జరగడంలేదు. జనవరిలోనూ పొలాల్లో ముంపునీరు దిగడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మరో వంక శివారు ప్రాంతాలకు నీరందించే బ్రాంచి పంటకాల్వలు పూడుకుపోయి రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఏటా సంక్రాంతికి పూర్తయ్యే దాళ్వా నాట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కొనసాగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలో ఇబ్బందులు వంటి అంశాలు పంట దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని రైతులు భయపడుతున్నారు.

కూనవరం మేజర్ డ్రెయిన్



ఇప్పటికీ తప్పని బెడద

గొలకోటి శ్రీనివాసరావు(చిట్టిబాబు), రైతు, వానపల్లిపాలెం

ముంపు బెడదతో ప్రతి ఏటా సార్వాను కోల్పోతున్నాం. దాళ్వాపైనే ఆశలు పెట్టుకుని వ్యవసాయం చేస్తున్నాం. ఈ ఏడాది ఇప్పటి వరకు పొలాల్లోని ముంపునీరు బయటకు పోలేదు. ఎంతో వ్యయప్రయాసల కోర్చి ఇంజన్లతో నీరు బయటకు తోడినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడికక్కడ డ్రెయిన్లు మొరాయించడంతో ఇప్పటికీ నాట్లు వేయలేకపోయాం. సార్వా ఎలాగూలేదు. దాళ్వాకు కూడా అవకాశం ఉండదేమోనని సందేహం కలుగుతోంది. ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపాలి.


నెలాఖరుకు నాట్లు దాదాపు పూర్తయ్యే అవకాశం:

జి.కుమార్‌బాబు, వ్యవసాయాధికారి

వరుస తుఫానులతో ఈ ఏడాది ముంపు బెడద ఎక్కువయ్యింది. ఫలితంగా దాళ్వా నాట్లకు జాప్యం జరుగుతోంది. సగం విస్తీర్ణంలో నాట్లు పూర్తయ్యాయి. ఇప్పటి నుంచి నాట్లు చురుగ్గా పడే అవకాశముంది.



కాతేరు.. పేరు వినగానే శిలలపై శిల్పాలు చెక్కినారూ.. పాట గుర్తురాకమానదు. నిజమే, మనవాళ్లు చెక్కిన అందమైన విగ్రహాలు దేశం నలుమూలలకూ వెళ్లడమేకాదు, విదేశాలకు సైతం తరలి వెళుతున్నాయి. రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని కాతేరు గ్రామంలోకి వెళ్లగానే శిల్పాల తయారీ అడుగడుగునా కనిపిస్తుంటుంది. ఎంతో నైపుణ్యం కలిగిన శిల్పులు ఇక్కడ రాతి, పాలరాతి విగ్రహాలకు జీవం పోస్తారు. ఎక్కువగా దేవుళ్లు, దేవతల విగ్రహాలను ఇక్కడ తీర్చిదిద్దుతారు. వందల ఏళ్లుగా ఇది విగ్రహాల తయారీ కేంద్రంగా మారింది. ఎన్నో తరాల నుంచి ఆ విగ్రహాల తయారీల నిమగ్నమై ఉండి ఆ కళను కాపాడుకుంటూ వస్తున్నారు.



తథాగతుడు

దేవుడి రూపశిల్పులు!

» దేవతా విగ్రహాలకు కేరాఫ్ కాతేరు » వీరి చేతులతోనే శిలలకు విగ్రహరూపం

» విజయనగర సామ్రాజ్య కాలం నుంచి కొనసాగుతున్న శిల్పాల తయారీ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోకి కాతేరులో రాతి, పాలరాతి విగ్రహాల తయారీ తరతరాలుగా నడుస్తోంది. శిలలను చెక్కి విగ్రహాలుగా తీర్చిదిద్దడమే ఇక్కడ చాలామందికి ప్రధాన వృత్తి. దేశంతోపాటు విదేశాల్లో సైతం ఆంధ్రప్రదేశ్‌లోని కాతేరు రాతి శిల్పాలకు ప్రత్యేక డిమాండ్ ఉందంటే ఇక్కడి శిల్పుల కళానైపుణ్యం ఎంత గొప్పదో అర్థమౌతుంది. కాతేరు గ్రామంలో అద్భుతమైన కళాఖండాలను రాతిపై ఆవిష్కరించే శిల్పులు ఎందరో ఉన్నారు. కళలను పెంచి పోషించే విజయనగర సామ్రాజ్య హయాంలో శిల్పకళాకారులకు ప్రత్యేకమైన గౌరవం గుర్తింపు ఉండేది. ఆ క్రమంలో సింహాచలం ఆలయ నిర్మాణానికి కొంతమంది శిల్పులను విజయనగరం నుంచి తీసుకువెళ్లారు. ఆ ఆలయం నిర్మాణం పూర్తయ్యాక రాజావారి ఆదేశాలతో కొంతమంది శిల్పులను అప్పట్లో రాజమహేంద్రవరం, విజయవాడ, భద్రాచలం, కర్నూలు వంటి ప్రాంతాల రాజుల ఆహ్వానాల మేరకు ఆలయాల నిర్మాణాలకు శిల్పులు తరలివెళ్లారు. అలా వచ్చిన వారిలో ఒకరు పిల్లేడి నరసింహాచార్యులు.. విజయనగరం నుంచి వచ్చి రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరుకు చేరుకుని ఇక్కడ తన శిల్పకళను విస్తరించారు. వారి వారసులు కోమల ప్రసాద్ ఆచార్యులు, హరి నాగ భూషణాచార్యులు, సాయిరామ నాగశ్రీనివాసాచార్యులు, హైగ్రీవనాగాచార్యులు ప్రస్తుతం కాతేరులో రాతి విగ్రహాలను తయారుచేసి దేశ, విదేశాలకు పంపిస్తున్నారు. కాతేరులో రూ.వంద నుంచి రూ. పది లక్షల విలువ చేసే రాతి, పాలరాతి విగ్రహాలు తయారవుతున్నాయి. కాతేరు నుంచి అమెరికా, ఆస్ట్రేలియా, యూకే తదితర దేశాలకు సైతం విగ్రహాలను ఎగుమతిచేస్తున్నారు. ఇక్కడ తయారు చేసిన విగ్రహాలు దేశంలో తిరుపతి ఇస్కాన్, రాజమహేంద్రవరం గౌతమి ఘాట్‌లోని జ్ఞానసరస్వతి దేవాలయంతోపాటు శ్రీలంక వంటి దేశాల్లో నిత్యం పూజలు అందుకుంటున్నాయి.

రాతి విగ్రహాలకు డిమాండ్ తగ్గదు



రాతి విగ్రహాలను తయారు చేసే శిల్పులు నానాటికి తగ్గిపోతున్నారు. మా తర్వాత జనరేషన్‌లో రాతి విగ్రహాల తయారీ శిల్పులు లేరనే బాధ ఉంది. సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా దేవాలయంలో పూజలు అందుకునేది మాత్రం రాతి విగ్రహమే. మరే విగ్రహాన్ని దేవాలయం గర్భగుడిలో ప్రతిష్ఠించరు. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలకు ఇచ్చిన ప్రాధాన్యత రాతి విగ్రహాల తయారీకి ప్రభుత్వం ఇవ్వడం లేదు. ప్రభుత్వం సహకరించి ఇన్‌ఫ్రాస్టక్చర్ ఏర్పాటుచేస్తే మేమే ఉచితంగా శిల్పకళను బోధిస్తాం.


\- కోమల ప్రసాద్ ఆచార్యులు, భారత శిల్పనిలయం నిర్వాహకుడు, కాతేరు



విగ్రహ తయారీ

అమెరికాకు శ్రీకృష్ణుడు.. అక్షరాలా పది లక్షలు..


బన్సీహార్పూర్ రాయితో తయారు చేసిన శ్రీకృష్ణుడు ఫౌంటైన్ అమెరికా దేశంలోని వర్జీనియాలో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని కాతేరులో కోమల ప్రసాద్ ఆచార్యులు తయారుచేశారు. దీని విలువ రూ.10 లక్షలు. ఇలా ఎంతో ఖరీదైన విగ్రహాలు కూడా ఇక్కడ తయారుచేస్తుండడం వీరి ప్రత్యేకత



బాబా విగ్రహం

పాలరాతి విగ్రహాలు







ఆశ్రమంలో విదేశీ యాత్రికుల బృందం

30 ఏళ్లుగా వస్తున్నా..



నేను 30 ఏళ్లుగా ఫ్రాన్స్ నుంచి ఇక్కడికి వస్తున్నాను. పౌమి అనే మహిళ రాసిన పుస్తకంతో బాలయోగీశ్వరుల చరిత్రను తెలుసుకున్నాను. ఇక్కడ ఆధ్యాత్మికంగా ఒక శక్తి ఉంది. ఏ సమస్య వచ్చినా ఇక్కడకు వచ్చి వెళ్తే ఆ సమస్య పరిష్కారమవుతుంది. ఇక్కడవారి కన్నా బాలయోగీశ్వరుల విశిష్టత మాకే ఎక్కువగా తెలిసింది.

ప్యాట్రిక్ డకే, ఆధ్యాత్మిక గురువు, ఫ్రాన్స్

ఆధ్యాత్మికత, సంస్కృతి, సంప్రదాయాలకు
భారతదేశం ప్రత్యేకమైనది

ఫ్రాన్స్ ఆధ్యాత్మిక గురువు ప్యాట్రిక్ డకే

ముమ్మిడివరం బాలయోగీశ్వరుల ఆశ్రమాన్ని సందర్శించిన యూరోపియన్ బృందం

ఆశ్రమంలో ప్రార్థనలు చేసిన వివిధ దేశస్థులు



బాలయోగీశ్వరుల ఆశ్రమంలో యాత్రికుల బృందం



ముమ్మిడివరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికత, సాంస్కృతిక సంప్రదాయాలకు భారతదేశంలో ఒక ప్రత్యేకత ఉందని యూరోపియన్ యాత్రికుల బృందం కొనియాడింది. ఫ్రాన్స్‌కు చెందిన ఆధ్యాత్మిక గురువు ప్యాట్రిక్ డకే ఆధ్వర్యంలో ఫ్రాన్స్, బెల్జియం, స్విట్జర్లాండ్, లెబనాన్‌కు చెందిన 33 మంది విదేశీ యాత్రికుల బృందం బుధవారం ముమ్మిడివరంలోని శ్రీపెదబాలయోగీశ్వరులు, చినబాలయోగీశ్వరుల తపో ఆశ్రమ ప్రాంతాన్ని సందర్శించింది. పెదబాలయోగీశ్వరులు, చిన బాలయోగీశ్వరుల సమాధులు, వారి జనన మందిరాన్ని, తపస్సు ప్రారంభించిన ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ప్రార్థనలు నిర్వహించారు. తమిళనాడులోని మహాబలిపురాన్ని సందర్శించిన వారు అక్కడి నుంచి రాజమహేంద్రవరం వచ్చి ముమ్మిడివరం బాలయోగీశ్వరుల తపో ఆశ్రమాన్ని సందర్శించారు. ఇక్కడి నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం, తిరువణ్ణామలైతో పలు ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లనున్నారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన పౌమి అనే మహిళ బాలయోగీశ్వరుల తపో మహిమ, విశిష్టత, చరిత్రలను ఫ్రాన్స్ భాషలో పుస్తకాలు రాసి వీడియోల ద్వారా అక్కడి ప్రజలు, భక్తులకు ప్రచారం చేసేవారు. వీటికి ఆకర్షితులైన యూరోపియన్ యాత్రికులు ప్రతీ రెండేళ్లకు ఒకసారి బాలయోగీశ్వరుల తపో ఆశ్రమాన్ని సందర్శిస్తుంటారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన ప్యాట్రిక్ డకే 1987 నుంచి ముమ్మిడివరంలోని బాలయోగీశ్వరుల తపో ఆశ్రమానికి వస్తూ పలువురు విదేశీ యాత్రికులు, భక్తులకు ఆశ్రమ విశిష్టత, ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. విదేశీ యాత్రికుల బృందానికి బాలయోగీశ్వరుల కుటుంబ సభ్యులు కటికదల చంద్రరావు, కటికదల చినసుబ్బారావు, కటికదల బాలవివేకానంద, కటికదల బాలకృష్ణ, కటికదల బాలసత్యనారాయణ, కటికదల గంగాధర్, కటికదల స్వరూప్ వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పించి ఆతిథ్యాన్నిచ్చారు. యాత్రికుల బృందానికి పెదబాలయోగీశ్వరులు, చిన్న బాలయోగీశ్వరుల ఆధ్యాత్మిక చరిత్రలను వివరించి వారి చరిత్ర పుస్తకాలను అందించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తాడి నరసింహారావు, దాట్ల బాబు, యాళ్ల ఉదయ్, భక్తులు పెన్మెత్స జగ్గప్పరాజు, సీహెచ్ వెంకటరమణ, చిక్కం శ్రీనివాసరావు, దేశంశెట్టి గోపీలతో పాటు పలువురు యాత్రికులను కలిసి బాలయోగీశ్వరుల చరిత్రను వివరించారు.

మనస్సును నిశ్చలంగా ఉంచుకోవాలి

మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ

పిఠాపురంలో అనఘాష్టమి వ్రతాలు



పిఠాపురంలో దత్తాత్రేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న గణపతి సచ్చిదానంద స్వామీజీ

పిఠాపురం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మనస్సును నియంత్రణలో నిశ్చలంగా ఉంచుకోవడం ద్వారా జీవితంలో దేనినైనా సాధించవచ్చునని, అది ఆధ్యాత్మికతత్వంతోనే సాధ్యమవుతుందని మైసూరు అవధూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోని అగ్రహారంలో కొలువయి ఉన్న అనఘా దత్త క్షేత్రంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు అనఘాష్టమి వ్రతాలు నిర్వహించారు. భక్తులతో స్వామీజీ స్వయంగా వ్రతాలు చేయించారు. అనఘాష్టమి వ్రతానికి ఎంతో విశిష్టత ఉందని స్వామీజీ తెలిపారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా సుఖసంతోషాలు, శుభాలు కలుగుతాయని చెప్పారు. అంతకుముందు ఉత్తరాధికారి దత్త విజయనంద తీర్థ స్వామీజీతో కలిసి గణపతి సచ్చిదానంద స్వామీజీ పలే పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనఘాదేవి సమేత దత్తాత్రేయస్వామికి వారికి అభిషేకాలు అనంతరం హారతులు ఇచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం కలశపూజ, వేదపారాయణ, గోపూజ, శ్రీచక్రార్చన, రుద్రయాగ సహిత మహాగణపతి నవగ్రహ హోమం నిర్వహించారు.రాత్రి ప్రదోషకాల పూజ, నామసంకీర్తన, కాకడహారతి జరిగాయి. గోపూజ అనంతరం స్వామీజీ గోవుకు అరటిపండు తినిపించారు. ఉత్సవాలకు ఉభయ తెలుగురాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్నాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా తరలివచ్చారు.

ఎస్సీ వర్గీకరణ వల్ల జాతీయ ఐక్యతకు ముప్పు

మన దేశం రెండు ముక్కలు : కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్



విలేకర్లతో మాట్లాడుతున్న చింతా మోహన్

కాకినాడ సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ వల్ల భవిష్యత్తులో జాతీయ ఐక్యతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగితే మన దేశం రెండు ముక్కలవుతుందన్నారు. రాబోయే ఇరవై ఏళ్లలో ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశంగా అవతరించడం ఖాయమన్నారు. ఇందుకు కారణం ఉత్తర భారతదేశంలో మాదిగలు ఎక్కువగా ఉంటే, దక్షిణ భారతదేశంలో మాలలు ఎక్కువగా ఉంటారన్నారు. ఎస్సీ విభజన అంశం వల్లే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా ఏర్పడ్డాయన్నారు దళితుల జోలికి పోబట్టే రాష్ట్రం విడిపోయిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎస్సీ వర్గీకరణపై తన అభిప్రాయం తెలపాలని డిమాండ్ చేశారు. ఒకటిగా కలిసిఉన్న మాల మాదిగలను వేరు చేయాలని ఆది నుంచి తెలుగుదేశం పార్టీ భావించిందన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇచ్చింది ఆర్డర్ కాదని, డిజాస్టర్ అని అన్నారు. యూపీ, తమిళనాడు, కేరళలో లేని ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను ఆంధ్రప్రదేశ్‌లో వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎందరో త్యాగాలు, ఇందిరాగాంధీ కృషి వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం వచ్చిందని, దీనిపై కన్ను పడ్డ కార్పొరేట్‌లు కర్మాగారాన్ని నిర్వీర్యం చేసి భూములు అమ్ముకోవాలని చూశారన్నారు. కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల సాయం ఆకలితో ఉన్న వాడికి అరటిపండు చేతికి ఇచ్చినట్లు ఉందన్నారు. ఐసీయూ నుంచి బయటపడ్డామని సీఎం చంద్రబాబు మెడికల్ భాషలో చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విశాఖ ఉక్కును సంపూర్ణ స్థితికి తెచ్చే బాధ్యత చంద్రబాబుదేనన్నారు. బ్యాంకుల నుంచి రూ.45 వేల కోట్లు అప్పులు తెచ్చి ఎన్పీఏ పెట్టి రుణ మాఫీ చేయించుకున్న పెద్ద మనిషికి మళ్లీ బ్యాంకుల నుంచి రూ.10 వేల కోట్లు అప్పు ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం తయారవుతోందన్నారు. దేశ జనాభాలో 25 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీలకు బ్యాంకులు ఇస్తున్న అప్పుల్లో ఒక శాతం కూడా ఉండటం లేదని విమర్శించారు.

కాకినాడలో 15 నుంచి సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్

జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్ (కాకినాడ), జనవరి 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఫిబ్రవరి 15వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో బుధవారం ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు సన్నాహక ఏర్పాట్లపై అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ 2024-25ను కాకినాడ డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించనున్నారన్నారు. ఈ క్రీడలకు వివిధ రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది క్రీడాకారులతో 40 టీమ్‌లు పాల్గొంటాయన్నారు. ఈ జాతీయ స్థాయి క్రీడలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు స్టేడియంతోపాటు క్రీడాకారులకు అవసరమైన వసతి, భోజన, రవాణా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్టేడియంలో హాకీ టర్ఫ్ చుట్టూ గ్యాలరీలు, క్రీడాకారులకు డ్రెస్స్ చేంజింగ్ రూమ్‌లు బస కోసం ఏర్పాట్లుకు బేవరేజస్ కార్పొరేషన్ ద్వారా రూ.8కోట్లు నిధులు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఫిబ్రవరి 2వతేదీ నుంచి 5వతేదీ వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా ప్రాంగణంలో టెన్నిస్ అసోసియేషన్ టోర్నమెంట్ ఏర్పాట్లపై సమీక్షించారు. అలాగే ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 10వతేదీ వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో రాష్ట్రస్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. డీఆర్వో వెంకట్రావు, డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్, ఆర్అండ్‌బీ ఎస్ఈ కంఠు, డీఈవో రమేష్, ఆర్‌టీవో శివా రెడ్డి, జిల్లా హాకీ అసోసియేషన్ డైరెక్టర్ రవిరాజ్ పాల్గొన్నారు.

నేడు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలు ప్రదానం

అనపర్తి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అనపర్తిలోని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతియేటా పలువురు ప్రముఖులకు అందజేసే స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలకు సంబంధించి పలు రంగాల్లో నిష్ణాతులైన నలుగురికి గురువారం దుప్పలపూడిలోని ఆర్‌వీఆర్ కన్వెన్షన్ హాలులో జరిగే స్వామి వివేకానంద జయంతోత్సవాల సందర్భంగా ప్రదానం చేయనున్నట్లు రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎమ్.దుర్గా ప్రసాద్ తెలిపారు. 2025కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ పూర్వపు ఉపసభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, చిలుకూరి బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్, ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ సలహాదారు, బ్యారేజీల నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డును ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాధా మనోహరదాస్ ప్రభూజీలకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనపర్తి సమీపంలోని దుప్పలపూడిలో గల ఆర్‌విఆర్ కన్వెన్షన్ హాలులో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ చేతుల మీదుగా అవార్డులతో పాటు జ్ఞాపిక రూ.25 వేల నగదును అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ ఉన్నతాధికారి వివీ లక్ష్మీనారాయణ పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు హ్యాండ్ రైటింగ్ మారథాన్

జేఎన్టీయూకే, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకేలో గురువారం ఉదయం హ్యాండ్ రైటింగ్ మారథాన్ నిర్వహించనున్నట్టు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి తెలిపారు. 2000 మంది ఆదిత్య విద్యార్థులు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధులు కూడా పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమానికి అతిథులుగా కలెక్టర్ షాన్‌మోహన్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు ఎగ్జిక్యూటివ్ దిలీప్ పాత్రో, కాకినాడ జిల్లా 3వ అదనపు జడ్జి కమలాదేవి, జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ, ఆదిత్య డైరెక్టర్ శృతి రెడ్డి, సింగర్ యశస్వి, సద్గురు అకాడమీ చైర్మన్‌మహాలక్ష్మి హాజరుకానున్నారని చెప్పారు.

406 మంది పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు

కార్పొరేషన్(కాకినాడ), జనవరి 22(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ కార్యాలయం పరిధిలో 406మంది పంచాయతీ సిబ్బందికి ఎట్టకేలకు పదోన్నతులు లభించాయి. 196మంది గ్రామ పంచాయతీ గ్రేడ్ 4 కార్యదర్శులకు గ్రేడ్ 3 పదోన్నతులు, 210మంది గ్రేడ్ 5 కార్యదర్శులకు గ్రేడ్ 4 పదోన్నతి పొందారు. ఈ మేరకు పదోన్నతులు కల్పిస్తూ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి జీవో జారీ చేశారు. వారందరికీ ఈనెల 30న జిల్లా పరిషత్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ కోసం కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పదోన్నతులు లభించడంతో బుధవారం కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలుతెలిపారు.



కలెక్టర్‌ను కలిసిన కార్యదర్శులు

సమన్యాయంతో మేలు చేయడమే లక్ష్యం

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్‌కుమార్



పెనుమర్తిలో కాకినాడ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్

సర్పవరం జంక్షన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నిమ్న, దళిత, మైనారిటీ సామాజిక వర్గాలకు సమన్యాయంతో మేలు చేయడమే తమ లక్ష్యమని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రిటైర్డు ఐఏఎస్ జీఎస్ఆర్‌కే విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం కాకినాడ రూరల్ మండలం పెనుమర్తిలో కాకినాడ జిల్లా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిబరేషన్ పార్టీతో దళిత, మైనారిటీల వర్గాలకు అండగా ఉంటుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలన్నారు. బాధిత వర్గానికి చేరువగా నిలబడి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో ప్రజలను సంఘటితం చేసి రాజ్యాధికారంలో భాగస్వామ్యం అయ్యేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ జిల్లా కార్యాలయాలు ప్రారంభిస్తున్నామని, ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. విజయ్‌కుమార్ స్థాపించిన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి క్రిస్టోఫర్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఫులుగు నాగేశ్వరరావు, శివకోటి రాము, బి.కృష్ణ, కల్దరి కుమారబాబు, పెదరాజు, ఎస్.అన్నవరం, బుచ్చిరాజు, అరుణ్‌కుమార్, ఖండవల్లి లోవబాబు,ఏ.ధర్మరాజు పాల్గొన్నారు.

ముంగండలో రుగ్వేద మహాసభలు



రుగ్వేద సభలో పాల్గొన్న వేదపండితులు

పి.గన్నవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఏపీలో కూడా రుగ్వేదమును అభివృద్ధి చెయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది మునులు సంచరించిన ముంగండ(మునిఖండ)లో రుగ్వేద మహాసభలను ముంగండ శ్రీలక్ష్మీగణపతి మందిరంలో నిర్వహిస్తున్నారు. ఈక్రమంలోనే బుధవారం శ్రీఆశ్వలాయన మహర్షి రుగ్వేద పరిషత్ ఆధ్వర్యంలో సంపూర్ణ రుగ్వేద సంహిత, బ్రహ్మణ, ఆరణ్యక, ఉపనిషత్ పారాయణ, వేద విద్వత్ మహసభలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సభలు ఈనెల 26వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మొదటిరోజు పండితులు స్థానిక శ్రీఉమా మూలేశ్వరస్వామి ఆలయం నుంచి సభాస్థలి వరకు గ్రామప్రదక్షిణ, వేదపురష కలశస్థాపన రుగ్వేద సంహిత పారాయణ నిర్వహించారు. అనంతరం సాయంకాలం శ్రీదత్తాత్రేయ వేద విద్యా గురుకులం వ్యవస్థాపకులు, ప్రధానాచార్యులు బ్రహ్మశ్రీ గుళ్లపల్లి సీతారామచంద్ర మూర్తి ఘనపాఠి వేద విద్యార్థులకు ఆశీర్వచనమును అందించారు. తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సం బంధిoచి 70మంది రుగ్వేద పండితులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో స్వాతి నక్షత్ర పూజలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అంతర్వేది, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అంతర్వేదిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్ర పూజలను వైభవంగా నిర్వహించారు. తొలుత అర్చకులు శిరస్సుపై కలశాలు ధరించి ఆలయ ప్రదక్షిణ అనంతరం అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించారు. పంచామృతాలతో స్వామివారికి అభిషేకాల అనంతరం 108 కలశాలతో ప్రత్యేక పూజలు చేశారు.

వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం రూ.1.47కోట్లు



వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

» బంగారం 19 గ్రాములు, వెండి 890 గ్రాములు, 50 విదేశీ కరెన్సీ నోట్లు

ఆత్రేయపురం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం భక్తులు సమర్పించిన హుండీ కానుకలు లెక్కించగా రికార్డు స్థాయి ఆదాయం లభించింది. పర్యవేక్షణాధికారులు టి.ప్రసాద్, ఎన్.ప్రసాద్‌రాజు, బి.కిరణ్ సమక్షంలో స్వామివారి కానుకలు లెక్కింపు నిర్వహించారు. 40రోజులకుగాను ప్రధాన హుండీల ద్వారా రూ.1,20,88,369, అన్నప్రసాద హుండీల ద్వారా రూ.22,38,144 వెరసి రూ.1,47,48,923 ఆదాయం లభించింది. బంగారం 19 గ్రాములు, వెండి 890 గ్రాములు, 50 విదేశీ కరెన్సీ నోట్లు హుండీ ద్వారా లభించినట్లు ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.4,22,210 లభించింది. ఈ లెక్కింపులో అర్చకులు, గ్రామస్థులు, సిబ్బంది, కెనరా బ్యాంకు, దేవస్థానం సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాలలో విదేశీయుల సందడి



ఆయుర్వేద వైద్యాన్ని ఆశ్రయించిన హంగేరీ, స్వీడన్ దేశాలకు చెందిన ఇద్దరు మహిళలు

» చింతూరు మండలం నిమ్మలగూడెంలో మందులు కొన్న విదేశీ మహిళలు

చింతూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులోని ఆయుర్వేద వైద్య నిలయంలో విదేశీయులు సందడి చేశారు. చింతూరు మండలం నిమ్మలగూడెంలోని జమాల్‌ఖాన్ ఆయుర్వేద నిలయానికి యూరోపియన్ దేశాలైన స్వీడన్, హంగేరీలకు చెందిన పలువురు మహిళలు బుధవారం విచ్చేశారు. తమ రుగ్మతలకు సంబంధించి ఆయుర్వేద నిపుణుడు జమాల్‌ఖాన్‌కు వివరించి మందులు తీసుకున్నారు. తాము గతంనుంచి ఇక్కడి మందులు వాడుతున్నామని, కొరియర్ ద్వారా తమ దేశానికి తెప్పించుకుంటూ ఉంటామని వారు తెలిపారు. వాటి వినియోగం ద్వారా సత్ఫలితాలు ఉన్నాయన్నారు. భారతదేశ పర్యటనకు వచ్చిన సందర్భంగా తాము నేరుగా ఇక్కడి ఆయుర్వేద నిలయం వద్దకు వచ్చామని స్పష్టం చేశారు. విదేశీయులైన మహిళలు ఆయుర్వేద మందుల దుకాణానికి రావడం, ఈ మందులు వాడుతున్నామని చెప్పడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

మెట్లపై నుంచి జారిపడి వ్యక్తి మృతి



ఈశ్వరరావు మృతదేహం

గొల్లప్రోలురూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మెట్లపై నుంచి జారిపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మరణించాడు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన సిరసపల్లి ఈశ్వరరావు (40) మంగళవారం రాత్రి తన ఇంటి మేడపై నుంచి దిగుతూ మెట్లపై నుంచి జారి పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి



బ్రహ్మయ్య మృతదేహం

మామిడికుదురు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పీతల వేట కోసం వెళ్లి మామిడికుదురు మండలం గోగన్నమఠం గ్రామానికి చెందిన పసింగు బ్రహ్మయ్య(49) మృతి చెందినట్టు నగరం ఏఎస్‌ఐ పి.కృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బ్రహ్మయ్య బుధవారం సాయంత్రం తన ఇంటినుంచి పాటుపోటు కాల్వవైపు చేపలవేటకు వెళ్లాడు. దాని పక్కనే ఉన్న వాడుకలో లేని చెరువులో పీతల కోసం వేటాడుతూ ప్రమాదవశాత్తూ వలలో చిక్కుకుని మరణించాడు. మృతుని కుమారుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బొలారో వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు



పటవల సెంటర్‌లో గాయాలపాలైన యువకులు

తాళ్లరేవు,జనవరి 22(ఆంధ్రజ్యోతి): తాళ్లరేవు మండలం పటవల హైవేపై బుధవారం రాత్రి ద్విచక్రవాహనాన్ని బొలారో వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. కోరింగ ఎస్‌ఐ పి.సత్యనారాయణ వివరాలప్రకారం.. మండపేట మండలం ఏడిద గ్రామానికి చెందిన పాసల వెంకటేష్, ప్రసాద్ కాకినాడనుంచి అమలాపురం ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు.పటవల సెంటర్‌లో వీరికి ఎదురుగా బొలారోవ్యాన్ వచ్చి బలంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు కాగా అపస్మారకస్థితికి చేరుకున్నారు. క్షతగాత్రులను స్థానికులు, పోలీసులు చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కోరింగ ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూడ్చిపెట్టిన వివాహిత మృతదేహానికి పోస్టుమార్టం



కొత్తపల్లి మండలం మూలపేటలో పూడ్చిన వివాహిత మృతదేహాన్ని తీస్తున్న దృశ్యం



పక్కనే బయటకు తీసిన బాక్స్

కొత్తపల్లి, జనవరి 22(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన వివాహిత మృతదేహానికి శ్మశానవాటికలో బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు. కొత్తపల్లి మండలం మూలపేట ప్రకాష్‌నగర్‌కు చెందిన గింజాల బాల(25) అదే గ్రామానికి చెందిన రాచపల్లి ప్రసాద్‌ను ఎనిమిదేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకుంది. ఇటీవల ప్రసాద్ వేరే యువతితో వివాహేతర సంబంధం పెట్టుకొన్నాడన్న కారణంతో భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. కాగా ఈనెల 19న భార్య బాల అనుమానాస్పదస్థితిలో మృతిచెందగా భర్త ప్రసాద్ గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టాడు. దీంతో అనుమానం వచ్చిన మృతురాలి తల్లి లక్ష్మి తన కుమార్తెను ప్రసాద్ హత్యచేశాడని కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కొత్తపల్లి ఎస్‌ఐ జి.వెంకటేష్ కేసు నమోదు చేశారు. దీంతో కొత్తపల్లి తహసీల్దార్ జి.చిన్నారావు నేతృత్వంలో కాకినాడ ప్రభుత్వాస్పత్రి ఫోరెన్సిక్ హెచ్‌వోడీ డాక్టర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో డాకర్ సతీష్, నలుగురు పీజీలతో వివాహిత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

మావ, అల్లుడి మధ్య కూర విషయంలో గొడవ



మృతి చెందిన రాజు

» మధ్యలో తలదూర్చిన వ్యక్తి తలపై కొట్టి హత్య చేసిన అల్లుడు

ఎటపాక, జనవరి 22(ఆంధ్రజ్యోతి): కూర విషయంలో మావ, అల్లుడి మధ్య తలెత్తిన గొడవలో తలదూర్చి, ప్రాణాలు పోగొట్టుకున్నాడో వ్యక్తి.. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన ఎటపాక మండలం చోడవరం పంచాయతీలోని ఎర్రకుంట కాలనీకి చెందిన తుమ్మల సునీల్, పొడియం చిన చెంచయ్య మావ అల్లుడు. మంగళవారం రాత్రి వీరిద్దరి మధ్య కూర విషయంలో వివాదం జరిగింది. దీంతో ఆ సమయంలో అల్లుడు సునీల్ కోపంతో అతడి మావ చెంచయ్యపై కర్రతో దాడిచేశాడు. ఈ సమయంలో చెంచయ్యకు సన్నిహితుడైన రాజు అనే వ్యక్తి ఎందుకు కొడుతున్నావంటూ సునీల్‌ను కొట్టే ప్రయత్నం చేశాడు. దీంతో కోపోద్రిక్తుడైన సునీల్ తన చేతిలోని కర్రతో రాజును తల వెనుక భాగంలో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. ఘటన అనంతరం నిందితుడు సునీల్ అక్కడినుంచి పరారయ్యాడు. కాగా మృతుడు రాజు 20ఏళ్ల క్రితం విశాఖపట్నం నుంచి ఈ గ్రామానికి వచ్చి ఇంటింటా పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఎటపాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హార్న్ కొట్టాడని వ్యక్తిపై ముగ్గురి దాడి

స్కూటీని ట్రాక్టర్‌తో తొక్కించిన వైనం

ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు

అమలాపురం రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): స్కూటీపై వస్తూ హార్న్ కొట్టాడన్న నెపంతో స్థానిక యువకులు ముగ్గురు ఓ వ్యక్తిపై ఇనుప రాడ్‌తో దాడి చేసి స్కూటీని ధ్వంసం చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపారు. అమలాపురం రూరల్ మండల సవరప్పాలెం గ్రామానికి చెందిన కమ్మసత్తి దుర్గాప్రసాద్ మంగళవారం అర్ధరాత్రి సమయంలో స్కూటీపై బండారులంక వైపు నుంచి ఇంటికి వెళ్తున్నాడు. ఈదరపల్లి సమీపానికి వచ్చేసరికి ముగ్గురు యువకులు రోడ్డుపై అడ్డంగా ఉండడంతో హార్న్ కొట్టాడు. తాము లోకల్ అని హార్న్ కొడతావా అంటూ దుర్గాప్రసాద్‌తో వాగ్వివాదానికి దిగారు. ఈదరపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు పరమట ఆనందరావు, సురేష్‌లతోపాటు నారాయణపేటకు చెందిన బర్లి వీరవెంకటసత్యనారాయణ ఒక్కసారిగా అతడిపై దాడికి దిగారు. ఇనుపరాడ్‌తో దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమై అక్కడే కుప్పకూలిపోయాడు. అక్కడితో ఆగకుండా స్కూటీపై నుంచి ట్రాక్టర్‌ను పోనివ్వడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు ఆనందరావు, సురేష్, సత్యనారాయణలపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్టు సీఐ వీరబాబు తెలిపారు.

రూ.3.60లక్షల విలువైన ఎండుగడ్డి దగ్ధం



పూర్తిగా దగ్ధమైన తర్వాత మిగిలిన బూడిద కుప్ప

కరప, జనవరి 22(ఆంధ్రజ్యోతి): కరప శివారు పేపకాయలపాలెంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రూ.3.60 లక్షల విలువైన ఎండుగడ్డి దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన సలాది శ్రీనుబాబు ఎండుగడ్డి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఖరీఫ్ పంటకు సంబంధించిన 75ఎకరాల ఎండుగడ్డిని కట్టలుగా కట్టి స్థానిక సాయిబాబా గుడి వద్ద ఉన్న ఖాళీప్రదేశంలో భారీ మేటును ఏర్పాటు చేశాడు. కాకినాడ, పరిసర ప్రాంతాల్లో ఒక్కో కట్ట రూ.120 చొప్పున పాడిరైతులకు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. కాగా, మంగళవారం అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత కట్టలుగా పేర్చిన ఎండుగడ్డి మేటు ఒక్కసారిగా అంటుకుంది. క్షణాల్లో మేటంతా మంటలు వ్యాపించి అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో అటుగా వెళ్తున్న కొంతమంది వ్యక్తులు స్థానికులకు, కాకినాడ జగన్నాథపురంలోని ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. కానీ, ఫైరింజన్ వచ్చేసరికి ఎండుగడ్డి పూర్తిగా తగులబడిపోయింది. ఫైర్‌సిబ్బంది అవిశ్రాంతంగా శ్రమించి మంటలు చుట్టుపక్కలకు వ్యాపించకుండా ఆర్పివేశారు. కాగా ఈ ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జనసేన నేత బోగిరెడ్డి గంగాధర్ ఘటనాస్థలికి చేరుకుని అధికారులకు సమాచారం అందించారు. బాధితుడిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పథకాలపై ఎంపోటీలకు శిక్షణ తరగతులు

సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో నిర్వహణ

ముగిసిన రెండో బ్యాచ్ ట్రైనింగ్



శిక్షణార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్

సామర్లకోట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన పెంపొందించేందుకు మాస్టర్ ట్రైనీలకు ఈటీసీ ఆవరణలో అందిస్తున్న రెండురోజుల శిక్షణ తరగతులు క్షేత్రస్థాయిలో సద్వినియోగం అయ్యేందుకు మరింత కృషి చేయాలని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్ర ప్రిన్సిపాల్ జె. వేణుగోపాల్ అన్నారు. సామర్లకోట ఈటీసీ ఆవరణలో పీసా చట్టంపై పలు శాఖల అధికారులకు ఎంపోటీలుగా అందిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతుల రెండో బ్యాచ్ ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐదు జిల్లాలకు సంబంధించి ఆయా మండలాల అధికారులు 100మంది హాజరయ్యారు. గిరిజనుల అటవీ హక్కుల బాధ్యతలు, హక్కులు, పీసా-1996 చట్టంపై అవగాహన కల్పించారు. రెండు రోజుల శిక్షణ తరగతులకు హాజరైన 36 మండలాలకు చెందిన ఎంపోటీలకు సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అందజేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జాయింట్ డైరక్టర్ శ్రీదేవి, రమణ, జాయింట్ డైరెక్టర్ రామనాథం, ఫ్యాకల్టీలు శ్రీనివాసరావు, ఎం.చక్రపాణిరావు, నీహారిక, జగదీష్, వి.ప్రసాద్, వి. ఆంజనేయులు, పద్మజ,మొహిద్దీన్ పాల్గొన్నారు. పీసా చట్టంపై గురువారం నుంచి ఫిబ్రవరి 8 వరకూ అన్ని మండలాల పంచాయ తీ రా జ్ సిబ్బందికి రెండురోజుల శిక్షణ తరగతుల బ్యాచ్‌లు విడతల వారీగా జరుగుతాయని, 16రోజుల్లో ముగిస్తామని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

సామర్లకోట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): సామర్లకోట ఏడీబీ రోడ్డులో బుధవారం రాత్రి మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న 30ఏళ్ల వయస్సుగల వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడగా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. స్థానిక బీఎస్ఆర్ గోడౌములవద్ద రోడ్డుపై అపస్మారకస్థితిలో పడి ఉన్న అతడిని స్థానికులు గుర్తించి సామర్లకోట పోలీసులకు సమాచారం అందించారు. ట్రాఫిక్ ఎస్‌ఐ అడపా గరగారావు తన సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకుని ప్రైవేట్ అంబులెన్స్‌లో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు చికిత్స ప్రారంభించేలోగా తీవ్రరక్తస్రావంతో మృతిచెందాడు. మృతుడు స్థానిక రిలయన్స్ సంస్థలో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీనివాసరావుగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించి అతడి బంధువులకు సమాచారం అందించారు. సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినితో అసభ్య ప్రవర్తన కేసు

ఉపాధ్యాయుడికి రెండున్నరేళ్ల జైలు

ఉండ్రాజవరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో ఉండ్రాజవరం జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డి.గోపాలకృష్ణమూర్తికి ఏలూరు పోక్సో కోర్టు రెండున్నరేళ్ల జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధించినట్టు ఎస్‌ఐ జి.శ్రీనివాస్ బుధవారం తెలిపారు. గోపాలకృష్ణమూర్తి 2020, ఫిబ్రవరి28న పాఠశాలలో ఓ విద్యార్థినిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పటి ఎస్‌ఐ ఉపాధ్యాయుడిపై పోక్సో కేసునమోదు చేశారు. కోర్టులో వాదోపవాదనల తర్వాత పోక్సో కోర్టు న్యాయమూర్తి ఈనెల 21న జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు. ఈ కేసులో పీపీ రామాంజేయులు వాదనలు వినిపించారు.

చేనేత జౌళిశాఖలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద రాష్ట్రానికి ముంజూరైన స్మాల్ క్లస్టర్ డెవలెప్‌మెంట్ ప్రోగ్రాంలో పలు పోస్టులను తాత్కాలిక పద్ధతిన భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చేనేత జౌళిశాఖ కమిషనర్ జి.రేఖారాణి ఒక ప్రకటనలో కోరారు. క్లస్టర్ డెవలెప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ పోస్టులు 5, టెక్స్‌టైల్ డిజైనర్ పోస్టులు ఐదింటిని తాత్కాలిక పద్ధతిన నియమిస్తామన్నారు. అభ్యర్థులు ప్రకటన వెలువడిన 21రోజుల్లోపు దరఖాస్తులను అందజేయాలన్నారు. దరఖాస్తులను చేనేత జౌళిశాఖ కమిషనర్, 4వ అంతస్తు, ఐహెచ్‌సీ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లాకు అందించాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబరు 08645-232466ను సంప్రదించాలన్నారు.

మెండి కమలకు తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం



మెండి కమలను సత్కరిస్తున్న దృశ్యం

ముమ్మిడివరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, శ్రీశ్రీకళావేదిక వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పొయట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ముమ్మిడివరానికి చెందిన డ్వాక్రా సాధికార రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండి కమలకు అవార్డు అందించారు. తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అంతర్జాతీయ సాహిత్య సేవాసంస్థ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ మంగళవారం రాత్రి విజయవాడలోని శ్రీకౌతపూర్ణానంద విలాస్ కళావేదికలో అందించి దుశ్శాలువాతో సత్కరించారు.

రూ.15లక్షల విలువైన రెండు ట్రాన్స్‌ఫార్మర్‌ల చోరీ

కరప మండలం గొర్రిపూడి ఎత్తిపోతల పథకం వద్ద ఘటన

తుప్పల్లో విడిభాగాలు పడేసిన వైనం.. రాగి కోసమే చోరీ చేసినట్టు అనుమానం



రాగిని దొంగిలించగా ఘటనాస్థలి వద్ద మిగిలిన ట్రాన్స్‌ఫార్మర్ విడిభాగాలు

కరప, జనవరి 22(ఆంధ్రజ్యోతి): కరప మండలం గొర్రిపూడిలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వద్ద రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా గొర్రిపూడి, గురజనాపల్లి, జి.వేమవరం, చొల్లంగి, చొల్లంగిపేట గ్రామాల్లోని 4,800 ఎకరాలకు సాగునీరందుతోంది. కాలువల్లోని నీటి లెవిల్ పడిపోతుండడంతో సాగునీటి ఎద్దడి నివారించడానికి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు భావించారు. ఈ క్రమంలో గొర్రిపూడి నీటి సంఘం అధ్యక్షుడు జోకా అప్పలరాజు(తాతాజీ), కూటమి నాయకులు గండి వెంకటేశ్వరరావు, అనుకుల రాంబాబు, యనమదల దొరబాబు, అంకన విష్ణు బుధవారం ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లారు. అక్కడ రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లు అపహరణకు గురైనట్టు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ సమీపంలోని తుప్పల్లో ట్రాన్స్‌ఫార్మర్ విడిభాగాలు కనిపించడంతో దొంగలు వాటిలోని రాగిని దొంగిలించినట్టు నిర్ధారణకు వచ్చారు. ఈ ఘటనపై కరప పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పంతం నానాజీని కలిసి రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. చోరీకి గురైన రెండు ట్రాన్స్‌ఫార్మర్ల విలువ రూ.15లక్షలు ఉండవచ్చని భావిస్తున్నారు. లక్షలు విలువచేసే ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు ఎత్తుకెళ్లిపోయినా లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు ఏమాత్రం పట్టనట్టు వ్యవహరించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హోరాహోరీగా రాష్ట్రస్థాయి బ్రాహ్మణ క్రికెట్ పోటీలు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని అందజేస్తున్న కిమ్స్ డీన్ ఆనంద్‌ఆచార్య

అమలాపురం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత క్రికెట్ పోటీలు బుధవారం హోరాహోరీగా జరిగాయి. కోనసీమ బ్రాహ్మణ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో వైజాగ్ ఆచారి-వైజాగ్ నృసింహ జట్లు తలపడగా నృసింహ జట్టు విజయం సాధించింది. వాడపల్లి మహర్షి-కొవ్వూరి గాయత్రీ లయన్స్ మధ్య జరిగిన పోటీల్లో గాయత్రీలయన్స్ జట్టు విజయం సాధించింది. అంబాజీపేట-నందిగామ జట్ల మధ్య పోరులో అంబాజీపేట విజయం సాధించింది. అంబాజీపేట జట్టు క్రీడాకారుడు ఉపద్రష్ట నాని వంద పరుగులు సాధించారు. ఏపీ బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్రాంచి మేనేజర్ ఆకెళ్ల సూర్యభాస్కరం, కిమ్స్ డీన్ ఆనంద్‌ఆచార్యులు ముఖ్య అతిథులుగా హాజరై మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఉపద్రష్ట విజయాదిత్య, గండికోట సాయి, కర్రా బాబి, మహేంద్ర, అక్షయ్ పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం అమలుకు బీజేపీ ప్రయత్నం

భారీ ర్యాలీలో కాంగ్రెస్ నేతలు గిడుగు, డాక్టర్ పాలక్



కాంగ్రెస్ ర్యాలీలో గిడుగు రుద్రరాజు, డాక్టర్ పాలక్ వర్మ, టీకే విశ్వేశ్వరరెడ్డి తదితరులు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 22(ఆంధ్రజ్యోతి): దేశంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి ఆర్ఎస్ఎస్ భావజాలంతో కూడిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ పాలక్‌వర్మ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజమహేంద్రవరంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో భారీర్యాలీ చేశారు. ఈ ర్యాలీ కంబాలచెరువు నుంచి గోకవరం బస్టాండ్ వరకు సాగింది. గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రాంతాల వారీగా, మతాలవారీగా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకున్న ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని దేశంలో అమలు చేయాలనే ప్రయత్నం బీజేపీ చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంత వరకు ఈ దేశాన్ని విచ్ఛిన్నం కానివ్వమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, ట్రైనింగ్ ఇన్‌చార్జ్ జంగా గౌతమ్, జిల్లా ఇన్‌చార్జి కొలనుకొండ శివాజీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్.రామారావు, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు పుల్లారావు, డాక్టర్ వడయార్, పట్నాల శ్రీనివాస్, ఎం.శారద, కారింకి వెంకటేశ్వరరావు, సిటీ అధ్యక్షుడు మేడారపు భద్రం పాల్గొన్నారు.

విద్యార్థుల స్థాయికి దిగి బోధన చేయాలి

● డీఈవో సలీం బాషా


ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్ఎంను పరిశీలిస్తున్న డీఈవో సలీం బాషా

కాట్రేనికోన, జనవరి 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల స్థాయి ఆధారంగా బోధన చేసినప్పుడే వారి అభ్యసనా స్థాయి పెరుగుతుందని డీ ఈవో సలీం బాషా సూచించారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన సాగాలన్నారు. చెయ్యేరు శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎనిమిదవ దశ ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ సెంటర్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓర్పు, సహనం ఆభరణాలుగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌రోల్‌మెంట్ ఆందోళనకరంగా ఉందన్నారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాకు చెందిన 360మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్నట్టు కో ఆర్డినేటర్ పి.రాంబాబు వివరించారు. సమావేశంలో డైట్ లెక్చరర్ కళావతి, ఎంఈవో వైవీ సత్యనారాయణ, ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ జీవన్‌కుమార్, కేఆర్పీలు మామిడిశెట్టి రాంబాబు, అంకం చంద్రసూర్యం పాల్గొన్నారు.

12వ పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలి


డీఆర్వో రాజకుమారికి వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): 12వ పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి బీఎల్ఎన్ రాజకుమారికి యూటీఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని, 2003 డీఎస్సీ వారికి మెమో 57 ప్రకారం పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరారు. అమలాపురం పరిధిలో గల వివిధ పాఠశాలలకు 16 శాతం హెచ్ఆర్ఏ వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లాశాఖ గౌరవాధ్యక్షుడు పెంకే వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు సురేంద్ర, సహ అధ్యక్షులు జీవీ రమణ, కె.శ్రీనివాసరావు, ఐ.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ


కేవీపీఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ ముద్రించిన డైరీని బుధవారం కలెక్టరేట్‌లో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావుతో కలిసి కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు, యాలంగి సత్యనారాయణ, గెడ్డం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

● ఊపిరిపీల్చుకున్న స్థానికులు

పి.గన్నవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్‌లో మంగళవారం రాత్రి లోడు లారీ ఒక పక్కకు ఒరిగిపోయిన ఘటనలో ప్రమాదం తృటిలో తప్పింది. రహదారి అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిమిత్తం త్రీరోడ్ సెంటర్ నుంచి ఒక పక్క చాట్రుతో నల్లకంకరను వేశారు. దీంతో గంటిరోడ్ నుంచి వేగంగా వచ్చిన 20 చక్రాల లోడులారీ పల్లంగా ఉన్న వైపుకు ఒరిగిపోయింది. అదే సమయంలో లారీ పక్కనే ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులను స్థానికులు పక్కకు లాగారు. లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించ డంతో ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

వాకర్స్ క్లబ్ గవర్నర్‌గా నాగేశ్వరరావు



వాకర్స్ క్లబ్ గవర్నర్ నాగేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న క్లబ్ ప్రతినిధులు

అమలాపురంటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వాకర్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా గవర్నర్‌గా సప్పా నాగేశ్వరరావు బుధవారం బుధవారం ప్రమాణం చేశారు. అంతర్జాతీయ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అమలాపురం కూచిమంచి అగ్రహారంలోని శ్రీకళాగ్రాండ్‌లో జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ శర్మ, ఉపాధ్యక్షుడు గోకరకొండ నాగేంద్రరావు, రీజనల్ కౌన్సిలర్ బండి శ్రీనివాసరావు, ఏరియా కోఆర్డినేటర్ తేతల సత్యనారాయణరెడ్డి, మాజీ గవర్నర్ పచ్చిగోళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. వాకర్స్ ఉద్యమాన్ని ప్రతీ పల్లెకు తీసుకువెళ్లాలని ముఖ్య అతిథిగా హాజరైన ప్రభావతి సూచించారు. జిల్లా డిప్యూటీ గవర్నర్‌లుగా ఉండవల్లి సత్యనారాయణ, బి.ప్రసాద్, చౌడాబత్తుల సోమేశ్వరరావు, కేబినెట్ కార్యదర్శిగా పసుమర్తి గోపాలకృష్ణ, కోశాధికారిగా వలవల నాయుడు, బులిటెన్ ఎడిటర్‌గా పుత్సా కృష్ణకామేశ్వర్, జిల్లా వీఆర్వోగా యర్రమిల్లి సత్యనారాయణమూర్తితో ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో అమలాపురం వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బోనం సత్యవరప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ, చింతా శంకరమూర్తి, ఉప్పుగంటి భాస్కరరావు, పేరి లక్ష్మీనరసింహం, శిష్ఠా శ్రీహరి, గోటేటి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

'సీనియర్ సిటిజన్ల సేవలు అభినందనీయం'


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మాధవి

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్లు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమని అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి అన్నారు. స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘ పచ్చిగోళ్ల జనార్ధనరావు కల్యాణ మండపంలో బుధవారం ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించగా ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘ అధ్యక్షుడిగా యర్రమిల్లి విశ్వేశ్వరరావు, కార్యదర్శిగా నూలు సూర్యప్రభాకరరావు, కోశాధికారిగా శ్రీఘాకోళపు రాంపండుతో పాటు కార్యవర్గ సభ్యులచే విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ బాదం బాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విధంగా ఆర్యవైశ్య మహిళా సీనియర్ సిటిజన్ల సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల బాబి, కోశాధికారి కంచర్ల కృష్ణమోహన్, ఉపాధ్యక్షుడు పోలిశెట్టి సూరిబాబు, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు యెండూరి సీతామహాలక్ష్మి, ముఖ్య సలహాదారు నంబూరి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేసిన వాసవీక్లబ్ నూతన కార్యవర్గం

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ అమలాపురం శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆర్యవైశ్య సంఘం పచ్చిగోళ్ల జనార్ధనరావు కల్యాణ మండపంలో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షునిగా తటవర్తి వీవీఎస్ఎన్ ప్రసాద్, కార్యదర్శిగా తాడికొండ మార్కండేయగుప్తా, కోశాధికారిగా తటవర్తి సురేష్‌తో వాసవీ ఇంటర్నేషనల్ ప్రతినిధులు అడ్డగళ్ల వీవీ గుప్తా, మండవల్లి మురళీకృష్ణ, యెండూరి రాఘవ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గ కమిటీ చైర్మన్లను ప్రకటించారు. కల్చరల్ యాక్టివిటీ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి, గ్రేటరర్స్ కమిటీ చైర్మన్‌గా మండవల్లి మురళీకృష్ణకుమార్, వనసమారాధన కమిటీ చైర్మన్ అప్పన వీవీ భైరవస్వామివీరన్న, వివిధ విభాగాలకు కొమ్మూరి సుభాష్, యెండూరి వెంకటరమణకుమార్, చక్కా ప్రవీణ్, నంబూరి నరేష్, తటవర్తి సురేష్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయం

అమలాపురం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అమలాపురం మహిళా వాకర్స్‌హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కొంకాపల్లిలోని హరి మనోవికాస కేంద్రానికి బుధవారం ఇన్వర్టర్‌తో పాటు బ్యాటరీని అందజేశారు. ముప్పర్తి రాజారావు-ఆదిలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం కుమారులు సత్యనారాయణమూర్తి, సంజయ్ వీటిని అందజేశారు. వాకర్స్ అంతర్జాతీయ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి ముఖ్య అతిథిగా హాజరై మహిళా వాకర్స్‌ను అభినందించారు. క్లబ్ అధ్యక్షురాలు యర్రమిల్లి అనంతలక్ష్మి, కార్యదర్శి గోటేటి లక్ష్మి, కోశాధికారి కంకటాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం

అమలాపురం • ముమ్మిడివరం • పి.గన్నవరం • రాజోలు

ఘనంగా రామాలయాల్లో పూజలు

యానాం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): రామాలయాల్లో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. అయోధ్యలో బాలరాముని విగ్రహప్రతిష్ఠ చేపట్టి సంవత్సరం పూర్తికావడంతో యానాంలోని అన్ని రామాలయాల్లో కమిటీ ప్రతినిధులు, నిర్వాహకులు పూజలు నిర్వహించారు. శ్రీరామానామ జపంతో ఉత్సవ విగ్రహాలను యానాం పురవీధులలో ఊరేగించారు. చిన్నారులు శ్రీరామ, సీత, లక్ష్మణ, హనుమ వేషధారణలతో అందరినీ అలరించారు.

'పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

రాజోలు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శివకోటి సర్పంచ్ నక్కా రామారావు కోరారు. శివకోటిలో పశుసంవర్థకశాఖ ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్యశిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు సంవర్థక శాఖ ఏడీ రవికుమార్ మాట్లాడుతూ రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పశువుల వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. శిబిరంలో 30 పశువులకు టీకాలు వేసి మినరల్ మిక్చర్ ప్యాకెట్లను అందజేశారు. 60 పశువులను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఎల్‌వో విజయశేఖర్, ఏహెచ్ఏ తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి పి.సూర్యనారాయణరాజు పిలుపునిచ్చారు. తూర్పుపాలెంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని బుధవారం సర్పంచ్ గుర్లింక మురళీవెంకటసత్యనారాయణ ప్రారంభించారు. 70 పశువులను పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ అడబాల సాయిబాబా, ఎ.వెంకటేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గూడాలలో పశు వైద్య శిబిరం

అల్లవరం: పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకుని సేవలు పొందాలని పశు వైద్యాధికారి డాక్టర్ మేడిద నారాయణరావు అన్నారు. గూడాల గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దాకారపు చిరంజీవిరావు బుధవారం ప్రారంభించారు. పశువులకు నట్టల నివారణ టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. గేదెలు, ఆవులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు చేశారు. పశు సంవర్ధక శాఖ సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

పశువులకు వచ్చే వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

అంబాజీపేట: పాడి రైతులు పశువులకు వచ్చే వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారిణి దీపిక అన్నారు. ముక్కామలలో పశువైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. పశువులకు వ్యాధి నిరోధిక టీకాలు వేయడంతో పశువులు బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం మినీగోకులం షెడ్లను రాయితీపై అందిస్తుందన్నారు. ఆవులకు, గేదెలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

పొలంలోని నిల్వ నీటిని బయటికి మళ్లించాలి

● జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా ప్రధాన శాస్త్రవేత్త నందకిశోర్


కడలిలో వరి పొలాలను పరిశీలిస్తున్న నందకిశోర్

రాజోలు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వరి నాటిన 30 రోజుల వరకు ఒక్కోసారి ఎండాకు తెగులు ఆశించడం వల్ల దుబ్బులోని పక్క ఆకులు చిగురు నుంచి ఎండిపోతాయని జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా ప్రధాన శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నందకిశోర్ తెలిపారు. ఈ సందర్భంగా కడలి, చింతలపల్లి, కూనవరం గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖాధికారి వై.మధుకుమార్‌తో కలిసి పలు వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. పైరులో ఎదుగుదల లోపిస్తుందని, అలాగే దుబ్బు సరిగా చేయదు, ఈ పరిస్థితిని క్రెషక్ దశ అంటారు. నివారణకు పొలంలోని నిల్వ నీటిని కాల్వ ద్వారా బయటికి మళ్లించాలని సూచించారు. నత్రజని ఎరువులను వేయడానికి తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. తెగులు వ్యాప్తిని కొంత వరకు అరికట్టడానికి ఒక గ్రాము ప్లాంటోమైసిన్, 2 గ్రాములు కాపర్ హైడ్రాక్సైడ్ మందులను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ వీహెచ్ఏలు, వీఏఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీఎస్ యాప్‌పై అవగాహన ఉండాలి

అంతర్వేది, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం రామేశ్వరం, సఖినేటిపల్లిలంక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏవో నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముందుగా స్మార్ట్ ఫోన్ల ద్వారా రైతులకు ఎన్పీఎస్ఎస్ యాప్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ సబ్సిడీ పథకాలను రైతులు సకాలంలో వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, జనసేన మండల అధ్యక్షుడు గుబ్బల ఫణికుమార్, నీటి సంఘం అధ్యక్షుడు నామన నాగభూషణం, బోనం నరసింహారావు, కొణతం నరసింహారావు, దూలం జోగయ్య, పెన్మెత్స సూర్యనారాయణరాజు, నాయుడు సత్యనారాయణ, పుల్లెపు జోగయ్య, కౌరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు విధిగా పాటించాలి : డీఎస్పీ


ఈదరపల్లిలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పాల్గొన్న డీఎస్పీ ప్రసాద్

అమలాపురం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలని అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ చెప్పారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈదరపల్లిలోని ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అతివేగం మంచిది కాదని, మోటారు సైకిళ్లు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కళాశాల వద్ద నుంచి విద్యార్థులతో చేపట్టిన ర్యాలీలో పట్టణ సీఐ పి.వీరబాబు, ట్రాఫిక్ ఎస్ఐ ఏసుబాబు, ప్రిన్సిపాల్ సీహెచ్ సుబ్బారెడ్డి, నెహ్రూయువ కేంద్రం వలంటీర్లు ఈశ్వర్‌గౌడ్, సరోజిని పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

మలికిపురం: విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించుకోవాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం విశ్వేశ్వరాయపురం వివేకానంద పాఠశాల, మలికిపురం వాణి పబ్లిక్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో పోలీసువారి ఆధ్వర్యంలో హెల్మెట్‌పై అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. సఖినేటిపల్లి పోలీసుస్టేషన్ నుంచి టేకిశెట్టిపాలెం వంతెన వరకు బైకుపై అందరూ హెల్మెట్లు ధరించి ర్యాలీ చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణే కాకుండా ప్రతీఒక్కరూ వారి కుటుంబ సభ్యులు ప్రమాదాలకు గురవ్వకుండా తెలుగు యువత సభ్యులంతా కలిసి హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ జరిపారు.

'డిమాండ్‌కు అనుగుణమైన వస్తువులు విక్రయించాలి'

ముమ్మిడివరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్బన్ మార్కెట్‌లో స్థానిక డిమాండ్‌కు అనుగుణంగా వస్తువులను ఉత్పత్తి చేయడం ద్వారా అధిక లాభాలను సాధించవచ్చునని నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్బన్ మార్కెట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. స్వయంశక్తి సంఘాలు స్టాల్‌లో ఏర్పాటుచేసిన చీరలు, డ్రెస్సులు, తినుబండారాలు, జ్యూట్ బ్యాగులు, ఫ్లవర్‌వాజ్‌లు, కొవ్వొత్తులు, పేపర్ ప్లేట్లు, జ్యూవెలరీ ఐటెమ్‌లు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్, 1గ్రాము గోల్డ్ ఆభరణాలను వారు పరిశీలించారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా వస్తువులను ఉత్పత్తి చేయడం ద్వారా మార్కెట్ లభించి లాభాలను ఆర్జించవచ్చునని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ, కౌన్సిలర్ అడబాల సతీష్, కడలి నాగు, ఏఈ పీవీ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ జె.సత్యనారాయణరాజు, మెప్మా టెక్నికల్ ఎక్స్‌పర్ట్ టి.అనంతలక్ష్మి, పీఎంఎం భాస్కర్, సీవో రాజేశ్వరి, ఆర్పీలు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం అందజేత

అల్లవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బుంగ చిట్టిబాబు కుటుంబానికి పలువురు దాతలు సాయం అందజేశారు. దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు బాధితులను పరామర్శించి రూ.5వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. బాధిత కుటుంబంలో ఉన్న ఇద్దరు దివ్యాంగులను అధికారులు ఆదుకోవాలన్నారు. డి.రావులపాలానికి చెందిన బళ్ల అర్జునరావు బాధితుడికి రూ.10 వేల సాయం అందజేశారు. టీడీపీ నేత గుబ్బల రామ్‌ప్రసాద్ వంట సామగ్రి, గుబ్బల నాగేశ్వరరావు చీరలు అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ సాధనాల వెంకట్రావు, పోతుల నాగరాజు, తిక్కా బాబి, ఎంపీటీసీ ముత్తాబత్తుల రాంబాబు, గుర్రాల శ్రీను, పితాని సత్యప్రసాద్, దివ్యాంగ సంఘ నాయకుడు నాగారపు పరశురాముడు, బొంతు శ్రీనివాస్, ఎస్.విఘ్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా పోటీలు

యానాం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తామని యానాం జిల్లా యువజన అధికారి తిర్రి గోపి అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడా మంతిత్వశాఖ నెహ్రూ యువకేంద్రం యానాం శాఖ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా గోపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ క్రీడాపోటీలను నిర్వహిస్తామన్నారు. యువతీ యువకులకు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, సైక్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నారు. విజేతలకు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ చింతపల్లి కృష్ణాసుధాకర్, ఆర్ట్స్ కళాశాల సూపరింటెండెంట్ విద్యాసాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. బ్లాక్ లెవెల్ పోటీల్లో విజేతగా నిలిచిన 6 జట్లకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు.వ్యాయామ ఉపాధ్యాయులు కొప్పనాటి రమేష్, వడ్డి వరప్రసాద్, పోతుల సోమేష్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు నక్కల సుబ్బన్న, చింతం రామకృష్ణ పాల్గొన్నారు.

'లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలి'

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మెదడు బద్ధకంగా ఉంటుందని, దానిని ఉత్తేజపరిచిన వారు జీవితంలో లక్ష్యాలను సాధించగలుగుతారని కోనసీమ సైన్స్ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ అన్నారు. లక్ష్య సాధన కోసం విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు. కోనసీమ సైన్స్ పరిషత్ 2896 మహాసభను అమలాపురం రవీంద్ర విద్యా సంస్థల ప్రాంగణంలో విద్యా సంస్థల చైర్మన్ గిడుగు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. నాసో నిర్వహించిన పరీక్షల్లో రవీంద్ర పాఠశాల విద్యార్థులు మెండు శ్రేష్ఠ, వైష్ణవి, ఈశ్వర ఆదిత్య, శ్రావ్యమోక్షిత స్వర్ణ పతకాలు సాధించగా వారిని అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత తెలుగు పండితుడు మండలీక ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాగరత్నం దంపతుల మృతికి సర్పంచ్‌ల సంతాపం

అమలాపురం రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): చిందాడగరువు మాజీ సర్పంచ్ రాజులపూడి నాగరత్నం-కృష్ణమూర్తి దంపతుల మృతికి జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య ప్రతినిధులు బుధవారం సంతాపం తెలిపారు. భర్త కృష్ణమూర్తి చనిపోయిన మూడు రోజుల్లోనే భార్య నాగరత్నం మృతిచెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ఆ దంపతులు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు పొణకల గణేష్, రేలంగి దుర్గారావు, చెల్లుబోయిన వెంకటేశ్వరరావు, కరాటం రత్నప్రసన్న-ప్రవీణ్, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, మాజీ సర్పంచ్‌లు మట్టపర్తి నాగరాజు, రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు), డీసీసీబీ మాజీ డైరెక్టర్ జవ్వాది బుజ్జి, సూరిబాబు, బాలయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణకు సన్మానం

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా శాఖ నూతన అధ్యక్షుడిగా నియమితులైన అడబాల సత్యనారాయణను బుధవారం పలువురు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి అరవింద్, గోకరకొండ గంగన్నస్వామినాయుడు, అయ్యల బాషా, అరిగెల నాని, చొల్లంగి త్రినాథ్, యనమదల వెంకటరమణ తదితరులు సత్యనారాయణను సన్మానించి అభినందించారు. తొలుత ఇప్పటి వరకు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన యాళ్ల దొరబాబును ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

ఘనంగా భేటీ బచావో భేటీ పడావో ప్రథమ వార్షికోత్సవం

యానాం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభమై పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యానాం స్త్రీ, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. యానాం సాంఘిక సంక్షేమశాఖ అధికారి రెయ్య శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యానాం పరిపాలనాధికారి మునిస్వామి హాజరయ్యారు. పరిపాలనాధికారి కార్యాలయంవద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సంతకాల సేకరణ కార్యక్రమంనిర్వహించారు. యానాం మిషన్‌శక్తి ప్రతినిధులు, పాల్గొన్నారు.

రేపు సుకన్య సమృద్ధి యోజన మేళా

అమలాపురం టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తపాల శాఖ ఆధ్వర్యంలో అన్ని తపాలా కార్యాలయాల్లో ఈనెల 24న సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరిచేందుకు మేళా నిర్వహిస్తున్నట్టు అమలాపురం పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ మేళాలో జిల్లా వ్యాప్తంగా 3500 సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు తెలిపారు. పదేళ్లలోపు వయసుగల బాలికల పేరుతో ఈ ఖాతాలను ప్రారంభించవచ్చు. కాల పరిమితి 21 ఏళ్లగా నిర్దేశించారన్నారు. బాలికలకు 18 ఏళ్ల నిండిన తర్వాత ఉన్నత విద్య కోసం ఉన్న మొత్తంలో 50 శాతం వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. వివాహం నిమిత్తం నెల రోజులు ముందుగానీ, అనంతరం మూడు నెలల్లోపు ఈ పథకాన్ని ఉపసంహరించుకునేందుకు వీలు కల్పించామన్నారు. ఒక ఆర్థిక సంవత్సరానికి కనీసం రూ.250 నుంచి ప్రారంభించి గరిష్ఠంగా రూ.15 వేల వరకు చెల్లించవచ్చునన్నారు. ఖాతాలో జమ చేసిన మొత్తానికి పన్ను మినహాయింపు ఉందన్నారు.


దాత రమేష్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో సత్యనారాయణరాజు

అన్నప్రసాద ట్రస్టుకు విరాళం

అయినవిల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణానికి చెందిన ప్రభాల రమేష్ కుటుంబ సమేతంగా బుధవారం అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు రూ.25వేలు విరాళంగా అందజేశారు. దాత రమేష్‌కు ఆలయ ప్రధాన అర్చకుల ఆశీర్వచనం అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయ ఈవో ఎం. సత్యనారాయణరాజు దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

నేడు ప్రకృతి వ్యవసాయంపై సదస్సు

అంబాజీపేట, జనవరి22(ఆంధ్రజ్యోతి): స్థానిక ఉద్యాన పరిశోధన కేంద్రంలో కొబ్బరి, అంతరపంటలు, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించనున్నట్లు పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు ఓ ప్రకటనలో తెలిపారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాలు కొబ్బరిలో ప్రకృతి వ్యవసాయం, కొబ్బరిలో పుప్పొడి, పిందెల ఎదుగుదల, కొబ్బరి చెట్టు మొవ్వులను పరిశీలించనున్నారు. పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్న పరిశోధనలు సమీక్షిస్తారన్నారు.

అల్లవరం ఇన్‌చార్జి ఎంపీడీవోగా లక్ష్మణరావు

అల్లవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అల్లవరం ఇన్‌చార్జి ఎంపీడీవోగా పరిపాలనాధికారి బి.లక్ష్మణరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా పనిచేస్తున్న బీఎస్ఎస్ కృష్ణమోహన్ బదిలీపై వెళ్లడంతో ఇన్‌చార్జిగా లక్ష్మణరావుకు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీ కార్యదర్శులు ఎస్.రాజమోహన్, పెచ్చెట్టి సత్యనారాయణ, ఎస్.దుర్గాశ్రీనివాస్, చిక్కం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగాకలిసి అభినందించారు.

క్రీడాకారులకు టీషర్టులు బహూకరణ

అంబాజీపేట, జనవరి22(ఆంధ్రజ్యోతి): మండలస్థాయిలో జరిగిన ఖోఖో క్రీడల్లో ప్రతిభ కనబరిచి ప్రథమస్థానం సాధించిన తొండవరం హైస్కూల్ విద్యార్థులు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో టీషర్టులు బహూకరించారు. స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం పీవీ కేశవాచార్యులు పర్యవేక్షణలో కలెక్టర్ సమకూర్చిన టీషర్టులను పంపిణీ చేశారు. పీడీ పి.సూర్యనారాయణ పాల్గొన్నారు

అభయాంజనేయస్వామి దశమ వార్షికోత్సవం



కాట్రేనికోన, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ఉప్పూడిలోఉన్న అభయాంజనేయస్వామి దశమ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. రంబాల వెంకటసూర్యగోపాలకృష్ణ కుమారుడు విజయపరమేశ్వరశరశ్చంద్ర మూలాస్వామి(చిట్టిబాబు), భవానీ దంపతుల పర్యవేక్షణలో భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు జరిగాయి. ఆకొండి పవన్‌కుమార్‌శర్మ పండిత పరివారం నిర్వహణలో పూజలు జరిగాయి. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. మంగళవారం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, సర్పంచ్ రంబాల రమేష్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అయోధ్య ప్రథమ వార్షికోత్సవ పాదయాత్ర

అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠించి ఏడాదైన సందర్భంగా పల్లం నుంచి ఉప్పూడి వరకు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ నాయకులు బులుసు జగదీష్, పల్లం సర్పంచ్ మల్లాడి వీరబాబ్జి, ఓలేటి రామకృష్ణ, మల్లాడి రాధాకృష్ణ, గ్రంధి నానాజీ, గొలకోటి వెంకటరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో పాదయాత్ర జరిగింది. ఉప్పూడి చేరుకుని అభయాంజనేయస్వామి ఆలయంలో భజన నిర్వహించారు. అన్నసమారాధనలో పాల్గొన్నారు

అన్నక్యాంటీన్‌ను సందర్శించిన కమిషనర్

ముమ్మిడివరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలోని బళ్లగేటు సెంటర్‌లో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం నాణ్యత, టోకెన్లు జారీచేసే విధానం, సిబ్బంది విధుల నిర్వహణ వంటి వాటిని పరిశీలించారు. నిర్వాహకులకు సూచనలిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట ఫ్లోర్‌లీడర్ ములపర్తి బాలకృష్ణ, కడలి నాగు, ఏఈ పీవీ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ జె.సత్యనారాయణరాజు పాల్గొన్నారు.


అన్నక్యాంటీన్‌లో వివరాలు పరిశీలిస్తున్న కమిషనర్ రవి వర్మ

మండపేట

కొత్తపేట • మండపేట • రామచంద్రపురం



మాడవీధిలో ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

ద్రాక్షారామ మాడవీధిలో ఆక్రమణల తొలగింపు

ద్రాక్షారామ, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయం మాడవీధిలోని ఆక్రమణలను బుధవారం ద్రాక్షారామ పంచాయతీ అధికారులు, సిబ్బంది తొలగించారు. ద్రాక్షారామ భీమేశ్వర ఆలయం ఎదురుగా ఉన్న రంగోలి హోటల్ నుంచి మార్కెట్ మీదుగా యానం సెంటర్ వరకు ఉన్న ఆక్రమణలను తొలగించారు. స్వామివారి కల్యాణోత్సవాల్లో మాడవీధి గుండా యానం సెంటర్ నుంచి వేగాయమ్మపేట ఆస్థాన మండపానికి రథం చేరుతుంది. ప్రస్తుతం స్వామివారి రథం మాడవీధి గుండా వెళ్లడానికి ఆక్రమణలతో అవస్థలు పడాల్సి వస్తున్నది. ఉత్సవాల సమయంలో భీమేశ్వరాలయానికి వచ్చే భక్తులు వాహనాలు దారి మళ్లింపునకు కూడా అవకాశం లేకపోవడంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

ముందుగా నోటీసులు: మాడవీధిలో ఇరువైపులా ఆక్రమణలకు సర్వేయరు మార్కింగ్ చేశారు. అనంతరం పంచాయతీ పలుమార్లు నోటీసులు జారీ చేశారు. వ్యాపారులు ఆక్రమణలు తొలగించకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బంది ఆక్రమణలు తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెట్టా సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, ఎస్ఐ ఎం.లక్ష్మణ్, పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నాయకులు సహకరించాలి: భీమేశ్వరస్వామివారి రథం మాడవీధి గుండా వెళ్లేందుకు మరింత సౌలభ్యంగా ఉంటుందని సర్పంచ్ కొత్తపల్లి అరుణ తెలిపారు. ఆక్రమణల కారణంగా మార్కెట్‌లో రవాణాతోపాటు పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో ముంపునకు గురవుతున్నదని ఆక్రమణల తొలగింపునకు ప్రజా ప్రతినిధులు, మంత్రి సుభాష్, ఎంపీ బోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు.

విద్యా బోధనలో సరళ విధానం అవలంబించాలి



ఆర్జేడీ డాక్టర్ శోభారాణి

కొత్తపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అర్థమయ్యేలా అధ్యాపకులు సరళ విధానం అవలంబించాలని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎస్.శోభారాణి పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడున్న పిచ్చిమొక్కలను తొలగించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ రాజుకు సూచించారు. కళాశాలలో జరుగుతున్న విషయాలపై అంతర్గతంగా చర్చించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమైన ఆమె విద్యాబోధనలో అనుసరించాల్సిన పద్ధతులపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ రాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో ప్రభాకర్

రాయవరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): రాయవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదంతో వాడివేడిగా సాగింది. మధ్యాహ్నం ఎంపీపీ నౌడు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. తొలుత వివిధ శాఖ అధికారులు తమ శాఖల ప్రగతిని వివరిస్తుండగా ఎమ్మెల్సీ త్రిమూర్తులు మైక్ అందుకుని గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని విమర్శలకు దిగారు. దీనితో సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక ప్రజలందరికీ అందుతున్నదని ఎమ్మెల్సీకి సమాధానమిచ్చారు. ఎమ్మెల్సీ పలు సమస్యలపై విమర్శలు చేయగా కూర్మాపురం నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కొరిపెళ్ల శ్రీనివాస్ (బాబి) ఎమ్మెల్సీకి ధీటుగా సమాధానం ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలతోపాటు, ఉచిత ఇసుక అందుతున్నదని కావాలంటే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించేందుకు కూటమి నేతలు సిద్ధమని శ్రీనివాస్ బదులిచ్చారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీకి, కూటమిపక్ష ప్రజా ప్రతినిధులకు మధ్య వాడివేడిగా చర్చ జరగడంతో సమావేశంలో కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. మండల పరిషత్ ఏవో వైఎస్ఎన్ గోపాల్ 2024-25 సంవత్సరం సవరణ బడ్జెట్, 2025-26 సంవత్సరం అంచనా బడ్జెట్‌పై సమావేశంలో తెలిపారు. సభ్యులు అజెండాలో అంశాలను ఆమోదించడంతో సమావేశం ముగిసింది. సమావేశంలో ఎంపీడీవో కీర్తి స్పందన, తహశీల్దారు ఐపీ శెట్టి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కిషోరి బాలికల అభివృద్ధి, రక్షణ ప్రభుత్వ బాధ్యత



కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శ్రీదేవి

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 22(ఆంధ్రజ్యోతి): కిషోరిబాలబాలికల రక్షణ, అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అన్నారు. బుధవారం రామచంద్రపురం కౌన్సిల్ సమావేశ మందిరంలో సీడీపీవో అధ్యక్షతన వార్డు స్థాయి అధికారులకు కిషోరి వికాసంపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కిషోరీ వికాసం ద్వారా బాలల పరిక్షణకు వార్డు స్థాయిలో గ్రూపులు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు కిషోరీ వికాసం, బాల్యవివాహాలు, పోక్సోచట్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సుధీర్, డాక్టర్ రెడ్డి, ఎంఈవో నాగేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కె.నాగమణి, ఎం.పార్వతి, ఐ.కల్యాణి, జి.సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

కపిలేశ్వరపురం, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : మండలంలోని అచ్యుతాపురం పీహెచ్‌సీలో బుధవారం కుష్ఠువ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలనలో భాగంగా సర్పంచ్ రెడ్డి సుజాత అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో కుష్ఠువ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత చికిత్స విధానం, తదితర అంశాలపై వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, చంద్రశేఖర్, వైద్యాధికారిణి విజయదీపిక, డిజిటల్ అసిస్టెంట్ ఈశ్వరి, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గారావు, డీపీఎంవో వెంకటేశ్వరరావు, ఎంపీహెచ్ఈవో గోపాలకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రవీంద్రకుమార్, ఏఎన్ఎం పుష్పావతి, ఆశాలు శిరీష, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వృద్ధాశ్రమానికి ఫర్నిచర్ అందజేత

రాయవరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ బిజినెస్ కార్యాలయం రీజనల్ మేనేజర్ టి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బుధవారం సంజయ్ గాంధీ వృద్ధుల ఆశ్రమానికి ఫర్నిచర్, వంటసామగ్రి అందజేశారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వృద్ధులను చిన్నారుల మాదిరిగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధాశ్రమానికి కావల్సిన ఫర్నిచర్, సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ఆర్‌బీవో హెచ్‌ఆర్ పరాన్, ఎస్‌బీఐ రాయవరం మేనేజర్ ఆర్.రవికుమార్, ఆర్‌బీవో ఉద్యోగులు పవన్ సుధారాజు, సుధారాణి, టీడీపీ నేత ఉండవిల్లి రాంబాబు, సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, పడాల కమలారెడ్డి, వెలగల ఫణికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాయవరంలో వృద్ధాశ్రమంలో మాట్లాడుతున్న ఎస్‌బీఐ ఆర్‌బీవో

పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ

మండపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి) మండపేటలో పారిశుధ్యంపై అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాణి, కమిషనర్ టీవీ రంగారావు ఆదేశాల మేరకు పట్టణంలో పలు వార్డుల్లో బుధవారం దోమల నిర్మూలన చర్యలు చేపట్టారు.

పూర్తయిన రోడ్డు..తొలగిన పాట్లు

• గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో భారీ గోతులు • కూటమి ప్రభుత్వం రాకతో రోడ్డు నిర్మాణం • ప్రజల హర్షాతిరేకాలు

కె.గంగవరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ-కోటిపల్లి రహదారిలో కె.గంగవరంలోని రైస్ మిల్లు నుంచి దంగేరు సెంటర్ వరకు ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ రహదారిని పట్టించుకున్న వారు కరువయ్యారు. దీంతో పెద్ద పెద్ద గోతులతో ఈ రహదారి ప్రమాదాలకు చిరునామాగా మారింది. తరచూ ద్విచక్ర వాహనదారులు ఈ గోతుల్లో అదుపుతప్పి పడిపోయి ఆసుపత్రి పాలైన సందర్భాలున్నాయి. ప్రజల విజ్ఞప్తులతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధ్వానంగా ఉన్న సుమారు అర కిలోమీటరుకు పైగా ఉన్న ఈ రోడ్డు మరమ్మ తులపై దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం పూర్తవడంతో ప్రజలు, వాహన దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఇటీవల నిర్మాణం పూర్తయిన రహదారి

వాడపల్లి వెంకన్న ఒకరోజు ఆదాయం రూ.1.69 లక్షలు

ఆత్రేయపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.1,69,975 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

ఆలమూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి 23న మండపేట సబ్‌డివిజన్ కార్యాలయంలో వేదిక నిర్వహిస్తున్నట్లు సీజీఆర్ఎఫ్ కార్యదర్శి ఎన్.మురళీకృష్ణ తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సీజీఆర్ఎఫ్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ, సభ్యులు ఎన్ఎం.మణి, షేక్‌బాబర్‌తోపాటు పలువురు అధికారులు హాజరు కానున్నారని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వారి సమక్షంలో పరిష్కరిస్తారన్నారు. ప్రజలు ఈ వేదికను వినియోగించుకోవాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మండపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి) ఆటో డ్రైవర్లు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మండపేట సీఐ దారం సురేష్ కోరారు. మండపేటలో ఆటో యూనియన్ కార్మికులతో బుధవారం ఆయన సమావేశం జరిపారు. ఆటో ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఆయన ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాతారావు మృతికి సంతాపం

మండపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి) పట్టణ తోపుడుబళ్ల సంఘ మాజీ అధ్యక్షుడు బేవర తాతారావు(73) గుండెపోటుకు గురై మరణించారు. ఈయన మూడు దఫాలు తోపుడుబళ్ల సంఘ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు వున్నారు. ఈయన మృతిపట్ల తోపుడుబళ్ల సంఘీయులు సంతాపం తెలిపారు.

రీసర్వేపై సమీక్ష

రావులపాలెం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): రావులపాలెం తహశీల్దారు కార్యాలయంలో రీసర్వేపై సమీక్ష జరిపారు. సమావేశంలో ఆర్డీవో శ్రీకర్ మాట్లాడుతూ రీసర్వే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా రికార్డుల ఆధారంగా సర్వే జరపాలన్నారు. పైలెట్ విలేజ్‌గా పొడగట్లపల్లి ఎంపిక చేశామన్నారు. దీనిపై వీఆర్వో, సర్వేయర్లు క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు ముక్తేశ్వరరావు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్ఎంను పరిశీలిస్తున్న డీఈవో సలీం బాషా

విద్యార్థులస్థాయికి దిగి బోధన చేయాలి

డీఈవో సలీం బాషా

కాట్రేనికోన, జనవరి 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల స్థాయి ఆధారంగా బోధన చేసినప్పుడే వారి అభ్యసనా స్థాయి పెరుగుతుందని డీ ఈవో సలీం బాషా సూచించారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన సాగాలన్నారు. చెయ్యేరు శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎనిమిదవ దశ ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ సెంటర్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓర్పు, సహనం ఆభరణాలుగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌రోల్‌మెంట్ ఆందోళనకరంగా ఉందన్నారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాకు చెందిన 360మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్నట్టు కో ఆర్డినేటర్ పి.రాంబాబు వివరించారు. సమావేశంలో డైట్ లెక్చరర్ కళావతి, ఎంఈవో వైవీ సత్యనారాయణ, ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ జీవన్‌కుమార్, కేఆర్పీలు మామిడిశెట్టి రాంబాబు, అంకం చంద్రసూర్యం పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

కంప్యూటర్‌పై అవగాహన పెంచుకోవాలి

ఎమ్మెల్యే బండారు

ఆలమూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఎనిమిది కంప్యూటర్లను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు కంప్యూటర్స్‌పై అవగాహన పెంచడానికి ఫౌండేషన్ కృషిని అభినందించారు. ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్యను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, సర్పంచ్ నాతి లావణ్య, ఎంపీడీవో ఎ.రాజు, ఎంఈవో బి.అప్పాజీ, ఫౌండేషన్ ప్రతినిధులు సూర్య, అఖిల్ తదితరులతో పాటు కూటమి నాయకులు బండారు సంజీవ్, మెర్ల గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో మెరుగైన వైద్యానికి చర్యలు

ఆలమూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పేదలకు మెరుగైన వైద్యం అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరులోని సీహెచ్‌సీకి పూర్తిస్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తానన్నారు. ఆలమూరు సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సభ్యులుగా సిరిగినేటి పట్టాభి, చీపురుపల్లి గణేష్, గుత్తుల సూర్యకుమారి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలు, సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మొదటి సమావేశం నిర్వహించి ఆసుపత్రికి అవసరమైన మందులు, కంప్యూటర్, ఇన్వెర్టర్ తోపాటు పలురకాల వస్తువులు కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వానపల్లి పళ్లాలమ్మకు లక్ష చామంతి పూజ

కొత్తపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): వానపల్లి పళ్లాలమ్మ అమ్మవారికి బహుళ దశమిని పురస్కరించుకుని 24న సామూహిక లక్షచామంతి పూజ నిర్వహిస్తున్నట్టు ఈవో బి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పూజలో భక్తులు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా పాల్గొనవచ్చునని అన్నారు. ముందుగా తమ గోత్ర నామాలతో రూ.200 చెల్లించి పూజలో పాల్గొనవచ్చునని ఈవో తెలిపారు..

9న మహిళల సైన్సు విద్య, వైజ్ఞానిక ప్రదర్శన

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 22(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళల, బాలికల సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 9న రామచంద్రపురంలో సైన్సు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్టు రేవతి సైన్సు ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ కవిత, అధ్యక్షుడు కె.కృష్ణసాయి తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు, పాఠశాలస్థాయి నుంచి పీజీ స్థాయి వరకు చదువుకునే విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొనవచ్చని అన్నారు. విజేతలకు కేటగిరీల వారీగా నగదు బహుమతులు, పుస్తకాలు, సైన్సు కిట్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొనే వారు ఈనెల 31 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రవేశ రుసుము లేదన్నారు. వివరాలకు సైన్సు ఫౌండేషన్ అధ్యక్షుడు కె.శ్రీకృష్ణసాయిని 98661 30320లో సంప్రదించవచ్చని తెలిపారు.

పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలను విజయవంతం చేయాలి

మండపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలో నేటి నుంచి 31వ తేదీ వరకు జరిగే క్రైస్తవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ డేనియెల్‌పాల్ తెలిపారు. బుధవారం సభలు జరిగే ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా ఏడు రోజులపాటు నిర్వహించే సభలు ఈ ఏడాది 9 రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దైవజనులు సభల్లో ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. సభలకు హాజరయ్యే వారికి అవసరమైన వసతులు కల్పిస్తామన్నారు. సమావేశంలో క్రైస్తవ సంఘ నాయకులు ఎం.డెవిడ్‌రాజు, యేసురత్నం, ఎం.కుమార్, గోసాల ప్రసాద్ (ఏలియ్య) దూళి జయరాజు, గాలింకి నాగేశ్వరరావు, పాల్ సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుక



లోకేష్ జన్మదిన కేకు కట్ చేస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకను అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఘనంగా జరిపారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 43 అడుగుల కటౌట్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఫ్లెక్సీ కటౌట్ ఆవిష్కరిస్తుండగా పూల వర్షం కురిపించారు. అనంతరం గుమ్మడికాయలతో దిష్టి తీశారు. మహిళలు 500 మంది లోకేష్ కటౌట్‌కు హారతి ఇచ్చారు. అనంతరం మంత్రి కూటమి నాయకుల మధ్య కేకు కట్ చేసి మంత్రి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మీ, వైట్ల గజలక్ష్మీ, బళ్ల లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్, మాజీ ఎంపీటీసీ విత్తనాల వెంకటరమణ, మాజీ కౌన్సిలరు దంగేటి గౌరీశంకర్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు బాటలో లోకేష్: ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలో మంత్రి లోకేష్ నడుస్తున్నారని మంత్రి సుభాష్ అన్నారు. లోకేష్ జన్మదిన కేకు కట్ చేసి మంత్రి లోకేష్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వర్ణాంధ్ర సాధనలో లోకేష్ అవిరళ కృషి జరుపుతున్నారని కొనియాడారు.

నేడు పసలపూడిలో లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

రాయవరం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకుని 23న మండలంలోని పసలపూడి గ్రామంలో నియోజకవర్గ స్థాయిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రామచంద్రపురం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం పసలపూడిలో ఆయన మాట్లాడుతూ చెల్లూరు వంతెన సమీపంలో ఉన్న జీవీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు రక్తదానం చేయాలని తెలిపారు.

పశువైద్య శిబిరాలతో పాడి రైతులకు మేలు



అముజూరులో పాడి రైతులకు మందులు పంపిణీ చేస్తున్న డీసీ ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ తదితరులు

కె.గంగవరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నదని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కూళ్ల డీసీ ఉపాధ్యక్షులు ఎనుమల గోపాలకృష్ణ, పశుసంవర్ధక శాఖ ఏడిప ఓ.రామకృష్ణ అన్నారు. బుధవారం అముజూరు, దంగేరు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు జరిగాయి. వీటిని ఆయా గ్రామాల సర్పంచ్‌లు నానావరపు కళ్యాణి శ్రీనివాస్, కొప్పిశెట్టి వెంకట రమణ ప్రారంభిం చారు. ఈ శిబిరాల్లో పశువులకు పలు రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువైద్యాధికారిణి ఎం.బిందు, కె.భావనజ్యోతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సేవలందించారు.



గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామ్మూర్తి పంతులుకు నివాళి

కొత్తపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): గ్రాంధీక భాషను వ్యవహారిక భాషలోకి తీసుకు వచ్చిన పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు అని విద్యాబాలమందిర్ కరస్పాండెంట్ ఆర్.అనురాధ పేర్కొన్నారు. బుధవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నూకపెయ్యి శివరత్నం, రామోజు పూర్ణచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరిలో దిగుబడుల కోసం జింక్ పొటాష్‌లు వాడాలి

కె.గంగవరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): రబీ వరిలో దిగుబడులు సాధించాలంటే రైతులు తప్పనిసరిగా జింక్, పొటాష్ పోషకాలను వాడాలని జిల్లా వనరుల కేంద్రం డీడీ జ్యోతిర్మయి అన్నారు. బుధవారం అముజూరు, కూళ్ల శివారు నరజాడ గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో ఆమె మాట్లాడారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం ఏడిప రాజశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ ఏవీ రంగారావు, వ్యవసాయ శాఖ మండల అధికారి బలుసు రవి, డీఆర్‌సీ ఏవో మనోహర్, కూళ్ల డీసీ ఉపాధ్యక్షుడు ఎనుముల గోపాలకృష్ణ, అముజూరు సర్పంచ్ నానావరపు కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాల్లో మందుల అందజేత



వెదురుమూడిలో పశు ఆరోగ్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ రమణమూర్తి

కపిలేశ్వరపురం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుమూడి, అద్దంకివారిలంక గ్రామాల్లో బుధవారం ఆలమూరు పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు ఎల్.అనిత ఆధ్వర్యంలో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. వెదురుమూడిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఉపసర్పంచ్ చుండ్రు అచ్యుతరామయ్య, అద్దంకివారిలంకలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ నాతి గవరయ్య ప్రారంభించారు. వెదురుమూడిలో పశువైద్యాధికారి రమణమూర్తి 89 గేదెలు, ఆవులు, 50 గొర్రెలకు వైద్యసేవలు అందించగా, అద్దంకివారి లంకలో 66 గేదెలకు మందులు అందజేసినట్లు ఏడీ అనిత తెలిపారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ఊపిరిపీల్చుకున్న స్థానికులు

పి.గన్నవరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్‌లో మంగళవారం రాత్రి లోడు లారీ ఒక పక్కకు ఒరిగిపోయిన ఘటనలో ప్రమాదం తృటిలో తప్పింది. రహ దారి అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిమిత్తం త్రీరోడ్ సెంటర్ నుంచి ఒక పక్క చాత్రుతో నల్లకంకరను వేశారు. దీంతో గంటిరోడ్ నుంచి వేగంగా వచ్చిన 20 చక్రాల లోడులారీ పల్లంగా ఉన్న వైపుకు ఒరిగిపోయింది. అదే సమయంలో లారీ పక్కనే ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులను స్థానికులు పక్కకు లాగారు. లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యహరించ డంతో ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

అన్న ప్రసాద ట్రస్టుకు విరాళం

అయినవిల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణానికి చెందిన ప్రభాల రమేష్ కుటుంబ సమేతంగా బుధవారం అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీవిఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు రూ.25వేలు విరాళంగా అందజేశారు. దాత రమేష్‌కు ఆలయ ప్రధాన అర్చకుల ఆశీర్వచనం అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయ ఈవో ఎం. సత్యనారాయణరాజు దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.